
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 17, ఆగష్టు 2024 16 పేజీలు



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

16లో...

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్**



*ప్రభాతవార్త, సూర్యాపేట:* వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన తర్వాతనే వారికి చికిత్స అందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

# పూజలందుకున్న... వరలక్ష్మి దేవి

2లో..



- ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు
- కోరిన కోరికలు తీరాలని అమ్మవారికి వేడుకోలు
- వ్రత కథతో పూజ ముగింపు

*ప్రభాతవార్త, సూర్యాపేట:* వరలక్ష్మి దేవి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలను అందుకుంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇళ్లలోనే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణం. శ్రావణ మాసం విష్ణుమూర్తి నక్షత్రం పేరున ఏర్పాటయింది. అందుకే శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారు. దేవా దానవులు అమృతం కోసం క్షీరసాగర మధనం చేసినప్పుడు పాలసముద్రం నుంచి ఉద్భవించిన ఆదిశక్తి శ్రీ మహాలక్ష్మి, విష్ణు పురాణంలో విశ్వమాతగా కీర్తి పొందిన శ్రీ లక్ష్మి సకల వరప్రదాయని. వరలక్ష్మిగా ఆమె భక్తులతో పూజింపబడుతుంది. కోరిన కోరికలు తీర్చే వ్రతంగా పేర్కొంటారు. పరమేశ్వరుడే పార్వతికి ఈ విషయాన్ని చెప్పినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి. గిరిజా దేవి తొలిసారిగా ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి నవరత్న ఖచ్చితమైన లంక నగరాన్ని పొందినట్లు చెబుతారు. ప్రతి ఒక్కరు ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు. సకల సంపదలకు, అష్టైశ్వర్యాలతో, సకల భాగ్యాలకు వరలక్ష్మీదేవి వ్రతం తోడ్పడు తుందని భక్తుల నమ్మకం. ఈ వ్రతాన్ని ఆచ రించిన

- ఓటర్ జాబితాలో నిమగ్నమైన క్షేత్రస్థాయి సిబ్బంది
- గ్రామాల్లో నెలకొన్న ఎన్నికల సందడి
- రిజర్వేషన్‌ల కేటాయింపు పైననే ఉత్కంఠ

# ఎన్నికల కసరత్తును ప్రారంభించిన అధికారులు



*గుండాల ప్రభాతవార్త:* ఎట్టకేలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల కసరత్తును జిల్లా అధికారులు ప్రారంభించారు. ఇటీవలనే కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గత రెండు రోజుల కింద ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలోని అధికారులు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా కొంతమంది అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం 17 మండలాల పరిధిలో నాలుగు వందల ఇరువై ఒక్క గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో సుమారుగా 3666 వార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల జిల్లాలో నూతన ఏడు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య 428 చేరింది. ప్రస్తుతం జిల్లాలో ఆరు లక్షల 45 వేల 385 మంది ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్ జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకొని ఉన్నారు. ఇందులో 3 లక్షల 23 వేల 309 మంది స్త్రీలు, 3 లక్షల



16లో..

నకిరేకల్ 16 ప్రభాతవార్త గత కొంత కాలం నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని నల్గొండ జిల్లాలోని నకిరేకల్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు,

3లో...

**వీరి వద్ద నుండి సుమారు 5,20,000 విలువ గల 50 మొబైల్ ఫోన్లు, ఒక ఎర్టిగా కార్, నేరానికి ఉపయోగించిన ఐరన్ స్క్రూడ్రైవర్ స్వాధీనం**

# మొబైల్ ఫోన్ల దొంగల ముఠా అరెస్టు

**ఆరుగురు నిందితుల అరెస్టు, వీరిలో ఇద్దరు బాల నేరస్తులు**





**ఉద్యోగం చేసేది ఎలా ? పంచాయతీ కార్యదర్శుల నిరసన**

# అసలే అర్థిక ఇబ్బందులు.. అపై మానసిక వేధింపులు

8లో..



*మిర్యాలగూడ, అగస్టు 16 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య, పారశుద్ధ్య పనులు, ట్రాక్టర్ నిర్వహణ తదితర సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీలలో నిధుల కొరత ఎదుర్కొంటున్న ప్పటికీ తమ జీతాలతో పాటు , సొంత ఖర్చులు పెట్టిగ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ కనీస సౌకర్యాలు కల్పిస్తున్న తమను విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారంటూ తాఖీదులిస్తూ అధికారుల వేధింపులు మానుకోవాలంటూ శుక్రవారం మిర్యాలగూడ మండల పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తంచేశారు. తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ కార్యాల యంలో అందజేశారు. వారు మాట్లాడుతూ గత 8 నెలలుగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీ నిర్వహణ వారి సహకారం లేకపోవడంతో పలు సమస్యలతో పాటు

# పూజలందుకున్న వరలక్ష్మి దేవి

**మొదటి పేజి తరువాయి :**

వారికి లక్ష్మీనారాయణల అనుగ్రహం లభిస్తుందని నమ్ముతారు. వరలక్ష్మి దేవికి ఎన్నో పేర్లు ఉన్నాయి. ఏ నామంతో పిలిచినా అమ్మవారు ఆలకిస్తుందని కోరిన కోరికలు తీరుస్తుందని భక్తుల విశ్వాసం. ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, సంతాన లక్ష్మి, సౌభాగ్య లక్ష్మి, వసంత లక్ష్మి, వైభవలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, మోక్ష లక్ష్మి తదితర రూపాలలో భక్తులకు ఆమె దర్శనమిస్తుంది. వరమహాలక్ష్మి విద్యాలక్ష్మి పేరుతో సరస్వతి మాతగా సకల విద్యలను ప్రసాదిస్తుంది. ఐశ్వర్య లక్ష్మి పేరుతో సర్వసంపదలను అందజేస్తుంది. మండపాలపై బియ్యం పిండితో ముగ్గు వేసి కలశం ఏర్పాటు చేసుకున్నారు. అమ్మవారి ఫోటోలు ఏర్పాటు చేసుకున్నారు. పసుపు, కుంకుమ, గంధం, పూలు, తమలపాకులు, ఒక్కలు, ఖర్జూరాలు, అగర్బత్తీలు, కొబ్బరికాయలు



తదిరత సామాగ్రితో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా గణపతి పూజ నిర్వహించారు. చారుమతి సత్ప్రవర్తనను మకచ్చుకొని వరలక్ష్మీ దేవి కలలో కనిపించి తాను వరలక్ష్మి దేవినేని ఆమెను అనుగ్రహించ దళాచానని శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం తనను పూజ చేస్తే సకల సౌభాగ్యాలు ప్రసాదిస్తానని చెప్పింది. చారుమతి సంతోషంతో తల్లికి నమస్కరించి కీర్తించింది. దీంతో చారుమతికి సకల సంపదలు సిద్ధించాయి. మహిళలంతా ప్రతి సంవత్సరం చారుమతిని, వరలక్ష్మిని పూజించి వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధ లతో ఈ వేడుకలను జరుపుకొని అమ్మ వారి కృపకకు పాత్రులు అయ్యారు. ఉపవాస దీక్షలను ఆచ రించారు. సుఖ సంతోషాలు, అష్టైశ్వ ర్యాలు, ఆయు రారోగ్యాలు, సిరి సంపదలు కల్పించాలని అమ్మవారిని వేడు కున్నారు. సూర్యాపేట, నల్ల



గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆల యాల్లో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మహిళలు పిల్లలు కలశాలను ఏర్పాటు చేసుకొని వర లక్ష్మి వ్రతంలో భాగంగా పార వశ్యాన్ని చాటుకున్నారు.

**-మహిమాన్విత మాత వరలక్ష్మి దేవి**

సకల విద్యలు, సంపదలు, శుభాలను కలిగించే మహిమ గల వరాల కల్పవల్లి వరలక్ష్మి అని, శ్రావణ మాసంలో కుటుంబ శ్రేయస్సు కొరకు శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఆచరించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని గృహిణి గుండా రేవతి తెలిపారు. స్థానిక 37వ వార్డులో ప్రత్యేకంగా శ్రీ మహాలక్ష్మి నిలయంలో మహిళలందరూ కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అష్టలక్ష్మి దేవతలకు ప్రతిరూపమైన వరలక్ష్మి మాతను శోభాయమానంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి లలిత సహస్రనామార్చన గావించి ముత్తయిదువులకు వాయునాలుగా గాజులు, రవిక, పండ్లని ఇచ్చి ఆశీస్సులు అందుకున్నారు. మనలో



ఉండే దైవిక శక్తులను చైతన్య పరిచే పరాశక్తికి మరొక పేరే శ్రీ మహాలక్ష్మి అని ఆమె ఆరాధన సకల శుభాలను ప్రసాదిస్తుందని హాజరైన మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలా త్రిపుర సుందరి, తల్లాడ సావిత్రి గెల్లి శ్రీదేవి, నూనె పద్మ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవాలయంలో లక్ష్మీదేవి పూజలు

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి దేవాలయంలో మహాలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోనే కాకుండా తమతమ గృహాలలో మహిళలు చాలా మంది వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసంలో మూడవ శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రత దినంగా ఆచరించడం అనాదిగా ఆచారంగా వస్తున్నది. ఇందులో భాగంగా వరలాలిచ్చే తల్లి లక్ష్మీదేవికి ఆరోజు పూజలు చేసి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకుంటారు. పసుపు కుంకుమలతో అమ్మవారికి అర్చనలు చేస్తారు. కాగా ఈ శుక్రవారం కూడా లక్ష్మీపూజలను ఘనంగా జరుపుకొని పిండి వంటలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. గూడూరులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలచార్యులు ఆలయంలో అమ్మవారి



విగ్రహాన్ని ఏర్పాటు చేసి వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించగా పలువురు మహిళలు పాల్గొన్నారు. కుంకుమ పూజలు చేసారు.

## పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*

మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గురించి భావి తరాలకు తెలిసే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కెజికెఎస్ జిల్లా అధ్యక్షుడు యామగాని వెంకన్న, గోపా రాష్ట్ర కార్యదర్శి గోపి, డివిజన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్‌లు డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలో కెజికెఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. సర్వాయి పాపన్న జయంతి రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కల్లుగీత కార్మికులు పొందుతున్న హక్కులన్నీ అమరుల త్యాగఫలితమేనన్నారు. ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో నీరా ప్రాజెక్టులు నెలకొల్పాలని, సొసైటీలకు ఐదెకరాల భూమి ఇవ్వాలని, గీతాకార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఆర్థిక భరోసా ఇచ్చేందుకు వెంటనే రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లులు అందించాలన్నారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు మొడెం వెంకటేశ్వర్లు, బండారి శంకరయ్య, ఒరుగంటి వెంకన్న, మేడ ఉప్పలయ్య, బొమ్మగాని ఎల్లయ్య, పుట్ట ప్రభాకర్, బుర్ర కుమారస్వామి, ముత్తిలింగం, గంధసిరి శ్రీనివాస్, రాంపెల్లి వెంకన్న, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

## బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్న

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

బహుజన పోరాట వీరుడుగా అందరి గుండెల్లో నిలిచిపోయిన సర్ధార్ సర్వాయి పాపన్న చిరస్మరణీయుడని టియుడబ్ల్యుజె(ఐజెయు)జిల్లా అధ్యక్షుడు, గోపా జిల్లా నాయకుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. గూడూరులో శుక్రవారం గోపా మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బి శ్రీనివాస్, కె యాదగిరి, పి వీరస్వామి, ఎస్ సుధాకర్, కె వెంకన్న, పి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్‌గా శోభన్

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*



బిజెపి యువ మోర్చా మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా దారావత్ శోభన్‌నాయక్ నియామక మయ్యారు. ఈమేరకు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ఈ నియామకాన్ని ప్రకటించారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయ కులకు శోభన్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలక నుగుణంగా తనకు అప్పగించే భాధ్యతలన్నీ నిర వ్రహిస్తానన్నారు.

## నేడు అసుపత్రుల్లో ఓపి సేవలు బంద్

*మిర్యాలగూడ, అగస్టు 16 ప్రభాతివార్త*

కలకత్తాలో పీజి వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేట్ అసుపత్రుల్లోఓపి సేవలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఏ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జీవనజ్యోతి, సరితలు శుక్రవారం తెలిపారు. రోగులకు కలిగే అసౌకర్యాన్ని గుర్తించి అమానవీయ ఘటన బాధ్యులపై చర్యలు కోరుతూ చేపట్టే ర్యాలీలో మానవతా వాదులు పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు.

## ప్రజల కొరకు పని చేయండి

### ఎమ్మెల్యే మురళీనాయక్

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*




అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. కేసముద్రం రైతువేదికలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి నెల నిర్వహించే సమీక్షా సమావేశాల్లో పంచాయతి కార్యదర్శి మొదలు అధికారులందరూ విధిగా పాల్గొనాలన్నారు. సమావేశాలకు రాని అధికారులపై చర్యలు తప్పవన్నారు. మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగునీటి కొరత ఏర్పడకుండా చూసుకోవాలని, వైద్యాధికారులు తమ విధుల పట్ల ఎంతమాత్రం నిర్లక్ష్యం చూపరాదన్నారు. రెవెన్యూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అధికారులు రైతుల సమస్యల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏ అధికారైనా ప్రజల సమస్యలకు సంబంధించి ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని, నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన ధృష్టికి తేవాలన్నారు. కింది స్థాయి సిబ్బందిపై ఆధారపడి అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మండల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ వివిధ స్థాయిల నాయకులు పాల్గొన్నారు.

## రామాలయంలో వాసవిమాత పూజలు

*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త*

కేసముద్రంలోని శ్రీసీతారామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సాయి సంతోషి సహకార మండలి ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాజేష్‌శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిపారు, కార్యక్రమంలో ఆయల కమిటీ నిర్వాహకులు బిజ్జాల ప్రభాకర్, సహకార మండలి ప్రతినిధులు తవిడిశెట్టి సుధాకర్, తవిడిశెట్టి రవీందర్, పాదుర్తి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# పాత కక్షలతో వ్యక్తిపై దాడి

## ప్రమాదవశాత్తు కూతురు మృతి

*నాగారం 16 ప్రభాతవార్త*

పాత కక్షలు మనసులో పెట్టుకుని ఇంట్లోకి వెళ్లి వ్యక్తిపై దాడి చేసిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి దాదాపు 10 గంటల సమయంలో మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన కాసం సోమయ్య తండ్రి హనుమంతు అనే వ్యక్తి భోజనం అనంతరం చేయి కడుక్కోవడానికి బయటకు రాగా అదే గ్రామానికి చెందిన కదారి సైదులు, కదారి సోమయ్య తండ్రి నాగయ్య, కాసం కలింగం అనే ముగ్గురు వ్యక్తులు గతంలో ఉన్న పాత పంచాయతీలు మనసులో పెట్టుకోని అతనని చంపాలనే ఉద్దేశంతో కర్రలతో ఇనుప రాడ్డుతో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి దాడి చేశారు. దీంతో అతనికి అతని భార్యకు సోమయ్యకు కాలు విరిగి తలకు బలమైన గాయం అవగా అతని భార్యకు తలకు గాయాలయ్యాయి. అదే సమయంలో ఇంట్లో ఉన్న కూతురు కాసం పావని వయసు-14 సం వ త్స రాలు తన తల్లిదండ్రులను కొట్టి చంపుతున్నారు అనే భయాందోళనకు గురై తండ్రి వద్దకు రాబోయి కిందపడి చనిపోయిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చే స్తున్నామని అన్నారు. సంఘటన స్థలాన్ని సూర్యాపేట డిఎస్పి రవి సందర్శించి అనంతరం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఆయన వెంట సిఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఐలయ్య ఉన్నారు.



# మొబైల్ ఫోన్ల దొంగల ముఠా అరెస్టు

## ఆరుగురు నిందితుల అరెస్టు, వీరిలో ఇద్దరు బాల నేరస్తులు

**నకిరేకల్ 16 ప్రభాతవార్త** గత కొంత కాలం నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని నల్గొండ జిల్లాలోని నకిరేకల్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, జగ్గయ్యపేట పట్టణాలలోని సంతల వద్ద కూరగాయల మార్కెట్, బస్టాండ్‌ల వద్ద రద్దీ ప్రదేశాలలు ప్రజల నుండి మొబైల్ ఫోన్లను దొంగిలించుకోని పోతున్నారని ఈ నెల 12న నకిరేకల్ పట్టణానికి చెందిన కోల సైదులు తండ్రి వీరస్వామి, వయసు-30, టిఫిన్ బండి వ్యాపారం. అతను వ్యాపారం ముగిసిన తర్వాత తన టిఫిన్ బండితో పాటు తన ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో మూసి రోడ్‌లోని మమత హాస్పటల్ సమీపంలోకి వెళ్లే ఒక నెంబర్ ప్లేట్ లేని ఎర్టిగా కారు తన బండి ముందు ఆపి ఆ కారులో ఇద్దరు ఉండి నలుగురు వ్యక్తులు బయటకు దిగి తన వద్దకు వచ్చి స్క్రూడ్రైవర్ చూపిస్తూ ఏమైనా బంగారం, విలువైన వస్తువులు ఉంటే ఇవ్వాలని ఇవ్వకపోతే చంపేస్తా అని బెదిరించగా తాను తన వద్ద ఏమి లేవని వెళ్లనివ్వండి అని వెళ్తుండగా వారు నలుగురు వ్యక్తులు అతన్ని గట్టిగా పట్టుకోని అతని జేబులో ఉన్న వివో కంపెనీ వై-100 మోడల్ సెల్ ఫోన్‌ను మరియు జేబులో ఉన్న నగదు రూ.2200 తీసుకోని కారులో పారిపోయారు. వారు తీసుకుపోయిన సెల్ ఫోన్ విలువ సుమారు 19000 రూపాయలు ఉంటుంది. ఈ విషయంలో కోల సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు



చేసి ఆ దొంగల పట్టుబడి గురించి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్, గోపికృష్ణ, ఎస్ఐ నకిరేకల్ తన సిబ్బంది టీంలుగా ఏర్పడి ఆ నేరస్తులను శుక్రవారం నాడు ఉదయం 8.30 గంటల సమయంలో నకిరేకల్ పట్టణంలోని బాబాసాహెబ్ గూడెం బస్సు స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేట వైపు నుండి హైదరాబాద్ వైపు నెంబర్ లేని కారు వస్తుండగా అనుమానంతో ఆపి తనిఖీ చేసి అందులో గల ఆరుగురు నేరస్తులను పట్టుకోని వారి వద్ద నుండి 50 మొబైల్ ఫోన్లు నేరానికి ఉపయోగించిన ఒక ఎర్టిగా కారు, ఒక స్క్రూడ్రైవర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో మహిళ మృతి

*నాగారం 16 ప్రభాతవార్త*

వడదెబ్బతో మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఉడుతల యాదమ్మ(60) రోజు మాదిరిగానే కూలి పనికి వెళ్లి ఇంటికి వచ్చి ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

*నాగారం 16 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గృహ అవసరాల నిమిత్తం తప్పనిసరైతే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## చేపలు పడుతుండగా నీళ్లలో పడి వ్యక్తి మృతి

*కేతేపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



నోముల గ్రామానికి చెందిన బైరబోయిన శ్రీనివాసులు గురువారం మధ్యాహ్నాం సమయంలో మూసీ ప్రాజెక్టు కుడి కాలువ బొప్పారం తూము దగ్గర చేపలు పడుతుండగా అకస్మాత్తుగా నీళ్లలో మునిగి మరణించాడు. మృతుని వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి చేపలు పట్టడం మరియు కూలీ పని. మృతుని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేతేపల్లి పోలీస్ కేసు నమోదు చేసి విచారణ చేపడుతామని ఎస్ఐ శివ తేజ తెలిపారు.

## శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు

*చౌటుప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను కన్నుల పండుగా నిర్వహించారు. వందలాది మంది మహిళా భక్తులు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి-దివ్య దంపతులు మహిళలకు వాయనం సమర్పించారు. దేప రాజు-రమ్య దంపతులు ప్రసాద వితరణ గావించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, సంచ రాజు, గంజి వెంకటేశం, బడుగు సుజాత, నరిసంహ, కార్యవర్గ సభ్యులు రుద్ర యాదగిరి, పావని, రామకృష్ణ, నోముల శ్రీలత, ఆలయ ధర్మకర్తలు గోశిక అంజయ్య, వనం ధనుంజయ్య, గోశిక రవి, గోశిక పురుషోత్తం, గోశిక భాస్కర్, ఆలయ ప్రధాన అర్చకులు గంజి నరసింహులు తదితరులున్నారు.

## కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు యామ్‌ప్లీ ఫైర్ బహుకరణ

*హోలియా, ప్రభాతవార్త. ఆగస్టు 16:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కిర్తిశేషులు సోమయ్య జ్ఞాపకార్థం కుమారులు నాగయ్య, సైదులు, చంద్రయ్యలు 7వేల రూపాయల విలువ గల యామ్‌ప్లీ ఫైర్‌న పాఠశాలకు బహుకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో అమ్మ అదర్శ కమిటీ చైర్మన్ గౌతమి, జెడ్‌పీహెచ్‌ఎస్ ప్రధానో పాధ్యాయులు దాస వెంకన్న, పుర ప్రముఖులు అలుగుల బ్రహ్మారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయులు చింతల మాధవి, దివ్యలక్ష్మి, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


*చౌటుప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద కనీస సౌకర్యాలను కల్పించాలన్న ఉద్దేశంతో సిసి రోడ్డు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, వెన్‌రెడ్డి సంధ్య, కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, పోలోజు శ్రీలత శ్రీనివాస్, గుర్రం వెంకటేశం, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు పెద్ది కిషోర్‌శర్మ తదితరులున్నారు.



## మందకృష్ణను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*చౌటుప్పల్, ఆగస్టు 16 ప్రభాతవార్త*



మాదిగ జాతి హక్కుల కోసం గత 30 సం.రాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించిన సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్ తదితరులున్నారు.

# మున్సిపల్ ఉద్యోగులు అవార్డులు పొందడం అభినందనీయం



**కోదాడ ప్రభాతవార్త:**
కోదాడ మున్సిపల్ ఉద్యోగులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు పొందడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో కోదాడ మున్సిపాలిటి నుండి ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన శానిటరీ ఇన్స్పెక్టర్ పి.యాదగిరి, బిల్ కలెక్టర్లు టి.శివప్రసాద్, రంగాచారి అనంతలక్ష్మి స్వీపర్ హోమ నాగేశ్వరరావు, ట్రాక్టర్ డ్రైవర్ మహబూబ్ పాషాలను అభినందించి మాట్లాడారు. విధులను అంకితభావంతో నిర్వహించడం వల్లే అధికారులు వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మగతా ఉద్యోగులు సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి అవార్డులు పొందాలన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో అవార్డులు పొంది కోదాడ మున్సిపాలిటీకి పేరు తేవాలన్నారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ అవార్డులు పొందిన ఉద్యోగులను అబినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం పూల మాలలు శాలువా, మెమోంటోలతో అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందన పొందిన ఉద్యోగులు మాట్లాడుతూ.. తమ సేవలను గుర్తుంచుకొని మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ప్రత్యేకంగా అభినందనలు తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ళ కృష్ణారావు, పారా వెంకటేశ్వర్లు, వంటిపులి రమా శ్రీనివాస్, నెమ్మది దేవమణి, సింగారెడ్డి, అనిల్ రెడ్డి, ఖాజా మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం పద్మావతిలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**కోదాడ ప్రభాతవార్త:**



కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గాలుగా నిలుపుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు తెలిపారు. శనివారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడలో వైన్స్ సిండికేట్లో మద్యం సీసాలపై రూ.15 అదనంగా అమ్ముతున్నారని, ఇందులో ఎమ్మెల్యే ప్రమేయం ఉందని ఓ టీవీ ఛానల్కు మాజీ ఎమ్మెల్యే ఇటీవల బొల్లం మల్లయ్య యాదవ్ ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన ఆరోపణల పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. కోదాడలో వైన్స్ సిండికేట్ లేదని బొల్లం మల్లయ్య యాదవ్ తన ఓటమిని జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారు అన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు రావెళ్ల కృష్ణారావు, పారా వెంకటేశ్వర్లు, వంటి పులి రమా శ్రీనివాస్, మైలారపు శెట్టి భాస్కర్, నెమ్మది దేవమని, కాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -16 అంతర్ జిల్లా క్రికెట్‌కు కోదాడ క్రీడాకారుల ఎంపిక

**కోదాడ ప్రభాతవార్త:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో నిర్వహించే అండర్ 16 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు పోలూరి మణికృష్ణ, మరికంటి భువన్ సాయిలు ఎంపికైనట్లు కోచ్ షేక్ సిద్దిక్ శుక్రవారం తెలిపారు. వీరు ఈనెల 17వ తారీఖు నుండి ప్రారంభమయ్యే అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికైన క్రీడాకారులను మండల విద్యాధికారి మహమ్మద్ సలీం షరీఫ్, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రావు, ప్రవీణ్, కోదాడ క్రికెట్ అసోసియేన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, దర్గయ్య, చందా శ్రీను,




తుమ్మల సురేష్, నాయిని నాగేశ్వర్ రావు, ఖాజామియ, జబ్బర్, శ్రీకాంత్, బుల్లెయ్య తదితరులు అభినందించారు.

## ఎస్సారెస్పీ జలాలతో చెరువులను నింపాలి

**మునగాల ప్రభాతవార్త:**



ఎస్ఆర్ఎస్పీ జలాలతో చెరువులు కుంటల్లో నీరు నింపి రైతులను ఆదుకోవాలని బీసీ గౌడ సంఘం మండల అధ్యక్షుడు బత్తిని చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సా రెస్పీ జలాలను చివరి భూములను నీరందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభమైనా నేటికీ నీరు రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## బీసీ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చెవిరాల సీతారామయ్య

**మునగాల ప్రభాతవార్త:** బీసీ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చెమిర్యాల సతారామయ్య నియామక పత్రం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన చెవిరాల సీతారామయ్య మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ బీసీ సంఘ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తానని బీసీలు రాజ్యాధికారం దిశగా పోరాడుతానన్నారు. నా నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్‌కు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడుకి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పగిళ్ల సతీష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల కేంద్రంలో దేవాలయాల్లో గ్రామంలో వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అలయ అర్చకులు కుంకుమార్చన అమ్మవారికి ప్రత్యేకలంకరణతో పూజలు చేపట్టారు. వరలక్ష్మి వ్రతం రోజు ఇళ్లలో పూజలు నిర్వహిస్తే శుభం కలుగుతుందని మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆలయాల వద్ద ప్రత్యేక అలంకరణతో కకనకదుర్గ దేవాలయం పూజలు చేపట్టారు.




## మండలంలో వరలక్ష్మీ వ్రత వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఇళ్లలో కలశాలను ఏర్పాటు చేసుకొని గణపతి పూజ, వరలక్ష్మీ వ్రత కథ చదువుకున్నారు. వేకువ జామున తలంటి స్థానాలను ఆచరించి పిల్లలకు మామిడి తోరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలను చేపట్టారు. కోరిన కోరికలు తీరాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గణపతి పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. పండ్లు, పూలు, పాలు, గాజులు అమ్మవారికి సమర్పించారు. వరలక్ష్మి వ్రత ప్రాధాన్యతను తెలుసుకున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగతంతో కార్యక్రమాలు ముగిసాయి.

## రాఖీలు పంపేందుకు ప్రత్యేక కౌంటర్లు

**నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ వారు మహిళలకు కార్గో వినియోగదారులకు అందరికీ తమ తమ అన్నదమ్ములకు రాఖీలు పంపుటకు వీలుగా ప్రత్యేక బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అందువల్ల ఈ సదవకాశాన్ని అధిక సంఖ్యలో మహాళలందరూ వినియోగించుకొని తమ అన్నదమ్ములకు రాఖీలు స్వీట్స్, బహుమతులు టీజీఎస్ ఆర్టీసీ కార్గో కౌంటర్ల ద్వారా పంపు కొనవలసి నదిగా టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రంగారెడ్డి, నల్గొండ రీజియన్‌ల ఏటీఎంసీ రవీందర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన దిన వినియోగించుకోవాలన్నారు.

## షీ టీమ్స్‌పై అవగాహన

**నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నడి గూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూరిబా స్కూల్లో 200 మంది బాలికలకు షీ టీమ్స్, మహిళల భద్రత, రక్షణ మత్తు పదార్థాలు, గంజాయి, టీ సేఫ్ యాప్ పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై ప్రతి మహిళ సెల్ఫోన్‌లో టీ సేఫ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని ఉండాలని కోరారు. 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా సెంటర్ మౌనిక, కిరణ్మయి, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ రమణ, విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జానిపాషాకు డాక్టరేట్ ప్రధానం

**నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



ఉస్మానియా యూనివర్సిటీలోని అర్థశాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థి షేక్ జానిపాషాకు పిహెచ్‌డి ప్రధానం చేశారు. ఆచార్య బి.సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫన ముస్లిం మైనార్టీ ఎ స్టడీ ఇన్ ద సెలెక్టెడ్ డిస్ట్రిక్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన చేసిన షేక్ జానిపాషాకు బుధవారం బిఓఎస్ ప్రొఫెసర్ డైసి, డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్రలు వైవ నిర్వహించారు. ఈ వైవాలో సిద్ధాంత గ్రంథంను సమర్పించారు. పీహెచ్‌డి డాక్టరేట్ సాధించినందుకు కుటుంబ సభ్యులు, తోటి అధ్యాపకులు, స్నేహితులు ఆంనదం వ్యక్తపరిచారు.

## మునగాల ఏవోగా బుంగ రాజయ్య

**మునగాల ప్రభాతవార్త:** మునగాల ఏవోగా బుంగ రాజయ్య బాధ్యతలు చేపట్టినట్లు ఏవో అనిల్ కుమార్ తెలిపారు. గతంలో పనిచేసిన అనిల్ కుమార్‌కు బదిలీలపై పెన్ పహాడు మండలానికి వెళ్లినట్లు చెప్పారు. మునగాల ఏవోగా బుంగ రాజయ్య బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు.

# ఫీవర్ సర్వేలో ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎంపిడివో ఎస్‌పి జయలక్ష్మి

**చిట్యాల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గ్రామాల్లో నిర్వహించే ఫీవర్ సర్వేకు వచ్చిన వారికి ఆయా గ్రామాల ప్రజలు తమ ఆరోగ్య వివరాలు వెల్లడించాలని చిట్యాల ఎంపిడివో ఎస్‌పి జయలక్ష్మి అన్నారు. మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఫీవర్ సర్వేను నిర్వహించారు. గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే భాగంగా ఆమె పలు నివాసాల్లో సర్వేలో పాల్గొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీలతో కలిసి ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ తరచూ జలుబు, దగ్గుతో పాటుగా మూడు రోజులులైనా కూడా జ్వరంగా ఉన్నట్లని పించినట్లయితే వెంటనే వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. అనారోగ్య సమస్యల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పలు జాగ్రత్తలు తీసు కోవాలని నివాసాల్లో, చుట్టుప్రక్కల దోమలు నిల్వ లేకుండా చూసు కోవాలన్నారు. మురుగుకాల్వలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి చెత్త చెదారం పేర్కొన్నచో పంచాయతీ పారిశుద్యం సిబ్బందికి తెలియజేయాలని చెప్పారు. వైద్య సిబ్బంది చేసే ఫీవర్ సర్వేలో ఏదేని గ్రామంలో జ్వర బాధితులున్నట్లయితే అక్కడే పలు పరీక్షలను నిర్వహించి డెంగ్యూ జ్వరంగా తేలినట్లయితే తక్షణమే స్థానికంగా ఉండే ఆసుపత్రికి తరలిస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమా చేసుకోవాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త):



ప్రతి ఒక వ్యక్తిగత బీమా చేసుకోవాలని అనుకోని ప్రమాదాలలో అత్యవసరంగా బీమా అవసరం ఉంటుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శు క్రవారం సాగర్ రోడ్‌లోని విష్ణు షాపింగ్ మాల్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఫణి యాదవ్ అరుణ దంపతులు స్టార్ హెల్త్ కేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ మేనేజర్ పి.రాజశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేవారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమాను చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఎటువంటి ఖర్చు లేకుండా చికిత్స పొందవచ్చు అని వారు తెలిపారు. మరిని ్న వివరాలకు మా కార్యాలయాన్ని సంప్రదించాలని సీనియర్ సేల్స్ మేనేజర్ ఫణి యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టమోని యాదయ్య, గిరి వెంకటయ్య, బుడిగ వెంకటయ్య, పలువ శంకరయ్య, కోడిదల దశరథ, దాసరి యాదయ్య, వీరమల్ల వెంకటేశ్వర్లు, కొండమీది ధనుంజయ, ముచర్ల శ్రీనివాసులు, మలిపెద్ది లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల కార్పెంటర్స్ నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక

కొండమల్లేపల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి పరిధిలోని కార్పెంటర్స్ వృత్తిదారులు బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం సమావేశమై కుల పెద్దలు పసునూరి చెన్నయ్యచారి, జగదీవ్వరాచారి, శేఖర్‌చారి, గోవర్ధన్ చారి తదితరులు సమోలో మండల కార్పెంటర్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు సల్లోజు శ్రీనివాసచారి, గౌరవాధ్యక్షులుగా జంగాచారి, ఉపాధ్యా క్షులుగా పసునూరు సురేష్ చారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు పరమేష్‌చారి, సహాయ కార్యదర్శి అండోజు కోటాచారి, కోశాధికారిగా పసునూరి నరేందర్ చారి, ఉపకోశాధికారిగా పోలోజు శివకుమార్‌చారి , సలహాదారులుగా శంకరా చారి, నరసింహాచారి, కార్య వ్యవర్గసభ్యులుగా రాఘవాచారి, వెంకటేష్‌చారి, నాగాచారి, నాగభూషణాచారి, నాగరాజుచారి, నరసింహాచారి, రామకృష్ణ చారి, నాగాచారి, షేక్ మస్తాన్, షేక్ జాని,మధు, వసంతాచారి, యాదగిరి చారి, శివకుమార్ చారి, నరేష్‌చారి, మల్లేష్ చారి, నాగార్జునచారి తదితరులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీనివాసాచారి మాట్లాడుతూ కమిటీ నిబంధనల మేరకు అందరూ పని చేసుకోవాలని అన్నారు. కార్పెంటర్స్ వృత్తిదారులను ప్రభుత్వ పరంగా కూడా ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అనంతరం నూతన కమిటీని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పాఠశాల అభివృద్ధికి ఆర్థిక చేయూత

నార్కట్‌పల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త



విద్యతోనే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నారు పలువురు నాయకులు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారంగా నిధులను సమకూర్చారు నేతలు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో వారు పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపి తమ వంతుగా అతిథి ఉపాధ్యాయులకు వేతనాలు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగించాలని కోరారు.కార్యక్రమంలో దాతలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి రూ.65వేలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, ఆలయ మాజీ ధర్మకర్త రేగట్టె నర్సిరెడ్డి రూ.10వేల రూపాయలు, వార్డు సభ్యులు కుకుట్ల చంద్రయ్య రూ.5వేల రూపాయలు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణతో కలిసి అందజేశారు.కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ రాజశేఖర్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు కుకుట్ల గణేష్, గంట శేఖర్ , బాలం జంగులు, చీర లింగయ్య, కొమ్ము మహేశ్ , పున్నం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

చిట్యాల రూరల్, ఆగస్టు 16, (ప్రభాతవార్త:





శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మహిళలకు అత్యంత ప్రీతికరమైన శుక్రవారం ఆలయాల్లో వరలక్ష్మి వ్రతాలు, పూజా కార్యక్రమాలు చిట్యాల మండలంలోని గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి. దేవాలయాలకు భక్తులు వేకువ జామునే పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. నేరడలోని శ్రీ ఆండాళ్ శ్రీ ఆళ్వార్ల సహిత శ్రీసీతారామంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రత పూజాకార్యక్రమాన్ని నిర్వహించగా మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. శ్రీ మహమ్మాయి శాంభవిదేవి ఆలయంలోని షోడవ వార్షిక బ్రహ్మోత్స వాల్లో చివరి రోజు సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. శాంభవిదేవి శ్రీ స్వర్ణకవవాలంకృత అలంకరణలో దర్శనమివ్వగా భక్తులు అశేశంగా హాజరై భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లమర్రి లక్ష్మయ్య, మృశం శ్రీనివాస్, అర్చకులు పాండురంగాచార్యులు, పెండోట సత్యనారాయణ, చొల్లేటి శివకిరణ్, దేవాలయ కమిటి కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వి.రమేష్

నార్కట్‌పల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల ప్రత్యేక అధికారిగా నల్లగొండ బిసి అభివృద్ధి అధికారి వి.రమేశ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇంతరవకు ఆ స్థానంలో సేవలందించిన డిఆర్‌డిఓ నాగిరెడ్డి స్థానంలో ఆయన చార్జ్ తీసుకుని బాధ్యతలను చేపట్టారు. మండల అభివృద్ధికి తన వంతు సహకారాం అందిస్తానని, అధికారులు సిబ్బంది తనకు సహకరించాలని కోరారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ, ఆగస్టు 16, (ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన దేవరకొండ, నేరడుగొమ్ము మండలాలకు చెందిన 142 మంది లబ్ధిదారులకు రూ. 42లక్షల విలువల గల చెక్కులను అందజేశారు. పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే శాఖ పరమైన చర్యలు

-ఎస్సై గోదారి రాజకుమార్

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండల కేంద్రంలో ఎస్సై గోదారి రాజకుమార్ ఆధ్వర్యంలో మద్యం తాగి వాహనాలను నడుపుతున్న వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న క్రమంలో వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకూడదని వారన్నారు. అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసు కుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోదావరి రాజ కుమార్‌తో పాటు కానిస్టేబుల్లు కృష్ణమోహన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# త్యాగధనుల పోరాట ఫలితమే స్వేచ్ఛా జీవితం





**ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సైదానాయక్**

**చిట్యాల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే స్వేచ్ఛా జీవితమని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు సైదానాయక్ అన్నారు. 78వ స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా గురువారం మండలంలోని చిన్నకాపర్తి గ్రామం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బానిస దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొంది స్వతంత్ర భారతావనిగా భారతదేశం ఏర్పడి 78ఏళ్లు అయిందని సమరయోధులు నాడు చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివని స్మరించు కున్నారు. మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు కష్టపడి చదువుల్లో ఉన్నతంగా రాణిస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆ గ్రామానికి చెందిన బందెల అంజయ్య రూ.10వేలు, వంగాల అంజిరెడ్డి రూ.6వేలు నగదును గతేడాది పదోతరగతి వార్షిక ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తొలి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులు మెట్టు హర్షవర్ధన్, నందిపాటి అక్షిత, మామిళ్ల అనూషలకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అదే గ్రామానికి చెందిన భాగం పరమేష్ పాఠశాల కంప్యూటర్ల నిర్వహణ నిమిత్తం రూ.5వేలు నగదును అందించారు. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు సీహెచ్ బాలకృష్ణ, పలువురు దాతల సహకారంతో బహుమతులు ప్రధానం చేశారు. గ్రామపెద్దలు మహ్మద్ జహంగీర్ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన ఎలాంటి సహాయమైన అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ ఆవుల మాధవి, ఉపాధ్యాయులు జ్యోతి, భూపాల్‌రెడ్డి, బాలకృష్ణ, నయీముద్దీన్, అష్రఫ్ అలీ, సాయిబాబ్, చంద్రశేఖర్, అబ్దుల్ గఫ్ఫార్, నవ్య, సుస్మిత, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తు లు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని మండలంలోని వెలిమినేడు జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆగ్రామానికి చెందిన అంతటి నర్సింహగౌడ్ సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన బహుమతులను ప్రధానం చేసి చేసి ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని చెప్పారు. అలాంటి త్యాగమూర్తులకు జోహార్లు అని పేర్కొన్నారు.1947 ఆగస్టు 15న భారత్ సార్వభౌమ దేశంగా హోదా సాధించుకుందని గుర్తుచేశారు. పాఠశాల హెచ్ఎం నర్సిరెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంకాల అశ్విని, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, నాతి కిరణ్‌కుమార్, అంశల శ్రవణ్, గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

...సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

..సంతకాల సేకరణ

**నాంపల్లి,16ఆగష్టు,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు ,దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించే వరకు మా పోరాటం సాగుతుందని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో సంతకల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సింగరాజుపల్లి,గొట్టిముక్కల,చింతపల్లి లక్ష్మణాపురం శివన్నగూడెం రిజర్వాయర్‌లను నింపి సాగు నీరు అందించడం ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించినా రిజర్వాయర్‌లకు సంబంధించిన పనులు కొంత మేర జరిగి కీలకమైన డిపిఆర్‌ను ఆమోదించకపోవడం ,సుమారు 27 కిలోమీటర్ల మేర కాలువను తవ్వే పనులకు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం లేఖ రాయకపోవడం ద్వారా ప్రభుత్వం తీవ్ర తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.డిండి ఎత్తిపోతల పథకం



సాధనకోసం కొనసాగింపుగా సంతకాల సేకరణ అన్ని గ్రామాలలో జరుగుతాయని ,మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిఇ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య,పల్లెటి వెంకటయ్య, రాములు, సైదులు, పాల్గొన్నారు.

# గొత్తి కోయలపై అంత నిర్లక్ష్యమెందుకో....?

**మేడారం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

గొత్తికోయల ఆరోగ్యంపై అంత నిర్లక్ష్యం ఎందుక అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులపై మండి పడ్డారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన లవ్వాల గ్రామం సమస్యల పై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు అర్జి పెట్టుకున్నట్లు తెలిసింది. అర్జీల పరిశీలనలో లవ్వాల సమస్యలు బయ పడ్డాయి. దీనిని పరిశీలించగా సమస్యలతో సతమతమవుతున్నామని అధికారులు ఎవరూ పట్టించు కోవడం లేదనే ఫిర్యాదుదో జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. వాహనం దిగగానే గొత్తి కోయలంతా అక్కడికి చేరుకొని సమస్యలు అడిగారు. రోడ్లు లేక అవస్థలు పడుతున్నారా, క రెంటు చీకట్లో ఉంటున్నారా, సోలార్ లైట్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. వాగునీరు త్రాగ వద్దని, వాటి ద్వారానే ఎక్కువ వ్యాధులు వస్తాయని కలెక్టర్ సూచించారు. ఇక్కడ దోమలు బాగా ఉన్నాయి. జ్వరాలు వస్తున్నాయా, వైద్యులు వచ్చి శిబిరం ఏర్పాటు చేశారా అని అడిగితే ఇప్పటి వరకు



రాలేదని కలెక్టర్‌కు సమాధానం ఇచ్చారు. అక్కడి నుండి ఆయన గ్రామస్తులతో కలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు.గదిలో కూర్చున్న పిల్లలతో మాట్లాడారు. ఈ విధంగా ఉన్నారు? కేంద్రానికి రోజు వస్తున్నారా అని పిల్లలను అడగ్గా, అవును అని సమాధానం ఇచ్చారు. బయటకు వచ్చి గ్రామస్తులతో, అంగన్‌వాడీ టీచర్లతో సరుకులు ఇస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సరైన ఆహారం పెడితే ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. గూడెం వాసులు అంతా ఆరోగ్యం గానే ఉన్నారా అని ప్రశ్నించారు. వైద్యులు ఈ గూడెంను సందర్శించక పోవడం ఏమిటి, అధికారులకు అంత నిర్లక్ష్యం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.




# ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త**



శ్రీ మహాలక్ష్మి దేవికి అత్యంత ప్రీతికరమై శ్రావణ మాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారంను వరలోక్ష్మి వ్రతంగా జరుకుని అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకునేందుకు మహిళలు ఎంతో భకి శ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను మండలమంతటా నిర్వహించారు.మండలంలోని మాంద్ర గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు.శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామావళి పూజ, వరలక్ష్మి కథ ఆద్యంతం ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు,అనంతరం మహిళలు ముత్తైదువులకు వాయనాలను అందించి ఆశీస్సులను పొందారు.వ్రతం సంకల్పంతో చేయించిన అర్చకులకు పాదపూజ చేసి దక్షిణ తాంబూలాలను అందజేశారు.కార్యక్రమంలో మూసోజు నవీన్ చార్యులు శైలజ, ఉత్తరపల్లి కరుణశ్రీ, గురుజ రాములు రాజేశ్వరి, అలుదాసు రాజు పద్మాయ్య, డా॥వనం యాదగిరి సువర్ణ, యాళ్ళ శ్రీనివాస్ రెడ్డి పుష్పలత, యాళ్ళ రామిరెడ్డి విజయలక్ష్మి, యాళ్ళ పద్మ, దొండ మహేశ్ ధనలక్ష్మి, పంగ అనిల్ మానస, వీణా, బండ మల్లారెడ్డి, మణెమ్మ, ఊపూరి జ్యోతి మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**



గోవిందరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం నాడు వందన పాఠశాల యందు బాల బాలికలచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెల్చుకున్నారని వందన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. సంతోష్ అన్నారు. వందన స్కూల్ యందు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రకృతిలో చెట్ల వలన కలిగూఏ ఉపయోగాలను తెలియపరుస్తూ చేసిన నాటికలో డ్రగ్స్ తీసుకోవడం వలన యువత ఎలా చెడు మార్గంలోకి వెళుతున్నారు. దానివలన ఎదురవుతున్న సమస్యలను కంటికి కట్టినట్లు దృశ్య రూపకంలో విద్యార్థులచే ప్రదర్శింప చేసినారు. సందేశ్యాత్మక నాటికలలో నటించి అత్యుత్తమ ప్రతిభ కనబడిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేసిన పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయుడు సామాజిక స్పృహతో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లలో ఉన్న ప్రతిభను బయటకి తీసిన పాఠశాల యాజమాన్యంను ప్రధానోపాధ్యాయుడుని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి రోజా పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి - స్వాన్

*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేదలైన విద్యార్థులకు అన్ని రకాల వసతులను సమకూర్చేందుకు పూర్తి కృషి చేస్తామని, అదే విధంగా తమ ప్రభతో రాణించే విద్యార్థులకు ప్రతిభ పురస్కార్ అందించి ప్రోత్సహిస్తున్నామని స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ నార్కట్‌పల్లి (స్వాన్) వ్యవస్థాపకులు మామిళ్ళ సత్తిరెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని 2023-24 సంవత్సరం పదవ తరగతి పీరక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ నుండి నగదు పారితోషికాన్ని అందించి శాలువాలు, మొమెంటోలతో సన్మానించి అభినందించారు.మెదటి బహుమతిగా 10 వేలు, రెండవ స్థానంలో ఇద్దరికి చెరో 2వేల రూపాయలను అందజేశారు. అంతుకాకుండా ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు అటెండెన్స్, స్టేజ్ పర్ఫార్మెన్స్, డాన్స్ తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులను సమకూర్చేందుకు కృషి చేస్తానని , కానీ విద్యార్థులు మాత్రం క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించి అందరికీ మంచి పేరు తేవాలని కోరారు.విద్యార్థులకు డాన్స్ నేర్పేందుకు ఎవరూనా



ముందుకు వస్తే వారికి తానే వేతనం అందిస్తానని అన్నారు.మున్ముందు పదవ తరగతి స్పెషల్ క్లాసుల సమయంలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తామని తెలిపారు.వసతుల లేమితో పాఠశాల దుస్థితిని చూసి బాధపడుతు తనవంతు సమాయ సహకారాలను అందించడానికి స్వాన్ సంస్థ అందిరినీ కలుసుకుని ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు.త్వరలో ఇంటికి 100 బడికి చందా అనే కార్యక్రమంలో ముందుకు వెళ్ళి వచ్చిన నిధులతో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తానని అందుకు అందరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వాన్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

*చిట్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని అభివృద్ధి పథంలోకి నడవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. మండల ఫోటోలు వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంకి ముఖ్య అతిధి మాట్లాడారు. ఫోటో గ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ఫోటోస్ రాకుండా భవన నిర్మాణం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సహ కరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా దేవరబోయిన సైదులు కార్యదర్శిగా పోరాకుల సుధీర్ కోశాధికారి చొప్పర లింగస్వామి కుటుంబ భరోసా ఇంచార్జిగా చిలువేరి కృష్ణ, ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మర్రి ఎలియాస్, పున్న రామకృష్ణ, పుట్ట మోహన్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీమన్నారాయణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్, పి వేణుమాధవ్, ఏళ్ళ భయ్యన్న, ముప్ప సుఖేందర్‌రెడ్డి, ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావు హోదాకు తగినట్లు ప్రవర్తించాలి



హరీష్‌రావుపై సింఎవ వ్యాఖ్యలు సిగ్గుచేటు
-మాజీ శాసన సభ్యులు చిరుమర్తి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త** రైతులనే కాదు దేవుళ్ళను కూడా తన అబద్ధాలతో మెసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్యనాయకులు హరీష్ రావును ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలె సిగ్గుచేటని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ధ్వజమెత్తారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర శ్రీస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రూ.9వేల కోట్లు కోతపెట్టిన ఘనుడు అని ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ నాటకాలకు తెలరలేపుతూ సోనియాగాంధి పుట్టినరోజు సందర్భంగా రుణమాఫి ఏకకాంలో పూర్తి చేస్తానని చెప్పి చేయకపోవడమే కాకుండా పార్లమెంటు ఎన్నికలకు ముందు ఆగస్టు 15 కల్లా పూర్తి చేస్తానని అన్నారు, అందులో కూడా రూ.9 వేల కోట్ల రూపాయల కోతను విధించడంలోనే వారి చిత్తశుద్ధి తెలుస్తోందని ఆరోపించారు.రైతులందరికీ రుణమాఫి చేస్తే తాను రాజీనామా చేస్తానని హరీష్ రావు లిఖిత పూర్వకంగా స్పీకర్‌కు స్పష్టం చేపినప్పటికీ తన వంకర వ్యాఖ్యలతో హరిష్ రావును టార్గెట్ చేసి ప్రజల్లో తప్పుడు వ్యాఖ్యలు చేసి రెచ్చగోట్టడం తగదని హెచ్చరించారు.రైతులకు అరకొర రుణమాఫి చేసి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు.వెంటనే 2 లక్షల రుణమాఫ చేయాలని లేదంటే రేవంత్ రెడ్డికి అటు దేవుళ్ళు ఇటు ప్రజలు, రైతులు తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందజేత

*రామన్నపేట, ఆగస్టు16 ప్రభాతవార్త*



మండలంలోని ఇంద్రపాలనగరం ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు స్వర్గీయ రవ్వ సత్తమ్మశ్రీరాములుల జ్ఞాపకార్థం గురువారం సాయంత్రం ప్రతిభ పాటవ పురస్కారాలను సామాజిక కార్యకర్త రవ్వ అశోక కుమార్ ఆద్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముదుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు శేఖర్, విద్యాకమిటీ చైర్మన్ నిరోష, ఉపాద్యాయులు నిర్మలామేరీ, గ్రామస్తులు తవుట భిక్షపతి, సింగనబోయిన జంగయ్య, శివగళ్ళ నర్సింహ, పున్న రామేశ్వర్, రవ్వ చంద్రశేఖర్, రవ్వ నర్సింహ, కడారి నరేందర్ పాల్గొన్నారు.

## రామచంద్రం గారి ఆశయాల కోసం పనిచేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*



రాచమల్ల రామచంద్రం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు.పార్టీలో వివిధ హోదాలలో హుందాగా నడుచుకుని అందరికీ ఆదర్శవంతంగా నివడమే కాకుండా వట్టిమర్తి గ్రామంలో 30 సంవత్సరాలు సర్పంచ్‌గా పని చేసి ప్రజలకు సేవ చేశారని, క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి పనిచేసిన ఆయన మరణం పార్టీకి తరని లోటని వారు పేర్కొన్నారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాచమల్లు రామచంద్రం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలి మరణించారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల కమిటి ఆధ్వర్యం లో పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, పంగ భిక్షం, కల్లూరి కంఠం, నన్నేసాబ్, యాదగిరి రెడ్డి, సోమనబోయిన సైదులు, కృష్ణారెడ్డి, భగవంత రెడ్డి, కల్లూరి యాదమ్మ, దండు నాగరాజు, దండు శంకర్, శంకరయ్య, దామర వేణు, అశోక్, మంద మారయ్య, రఘు, కృష్ణ, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*

గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి,విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామంలోని యువకులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని విద్యావేత్త విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు భిక్షపతి కోరారు.గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని గోపలాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ అధ్యఓతన జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఏ.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ ఏరుకొండ రామకోటి బహుమతులను అందజేశారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు కావాలసిన మైలిక వసతులే కాకుండా విద్యా వాలంటీర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గాలి నర్సింహ్మ, అమ్మఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ యాట అంజలి, గ్రామ కార్యదర్శి , గ్రామ పెద్దలు, స్థానిక యువకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాములమ్మ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త*



మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన చిట్టిపోలు రాములమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అదే విధంగా ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన పబ్బు లింగస్వామి కుటుంబ సభ్యులనూ సందర్శించి పరామర్శించారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

### హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

*చిట్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త:*

శ్రావణమాసంలోని రెండవ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మి వ్రతం కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం దంపగులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ డైరక్టర్ల ఆధ్వ ర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, అర్చకులు వాసుదేవశర్మలు ఎమ్మెల్యే దంప తులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆలయంలో జరుగుతున్న కుంకు మార్చన కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు రావడం సంతో షంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సి రెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట



సాయిలు, వనమా నిఖిల్ కుమార్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, నాయకులు ఎద్దులపురి కృష్ణ, కుక్కల మోహన్, నూతి సైదులు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బల రాంరెడ్డి, అర్చకులు గోవింద్, శుభం మిశ్రా తదితరులున్నారు.

# శ్రావణ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మి వ్రతాలు

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త*

పవిత్ర శ్రావణమాసం రెండవ శు క్రవారం కావడంతో పట్టణంలోని పలు దేవాలయాలు సామూహిక సామూహిక వరలక్ష్మి వ్రతాలు మహిళ భకు_లచే ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా దేవాలయంలో శ్రీశైవక్ వనితాశక్తి మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేద పండితుల సమక్షంలో వరలక్ష్మి వ్రత పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురమల్ల నాగలక్ష్మి, తమ్మన సుజాత, ఉప్పల పద్మ, ఆకులరజిని, మహిళ భక్తులు పాల్గొన్నారు.బూరుగడ్డలో.. పవిత్ర శ్రావణమాసం రెండవ శు క్రవారం బూరుగడ్డ శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం సామూహికంగా వరలక్ష్మి వ్రతములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,ప్రదీప్‌శర్మ, హుజూర్‌నగర్ ఎంపిడివో కందాల గిరిధరా చార్యులు, గిరిజాకుమారి, యర గాని గోపాలం, యరగాని గుర వయ్య, యరగాని రామ స్వామి, యరగాని నరసింహ రావు, యరగాని వీరసా ్వమి, గువ్వల అయోధ్య, యల మంచమ్మ, ఉషారాణి, అన సూర్యమ్మ, సుక్కు బాయమ్మ, నాగలక్ష్మి, శైలజ, మహాలక్ష్మి, అరు ణమ్మ, లక్ష్మి, ఆలయ సిబ్బంది గోవిం దరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు, భక్తురాళ్లు పాల్గొన్నారు.



# అసలే అర్థిక ఇబ్బందులు..అపై మానసిక వేధింపులు

**మొదటి పేజి తరువాయి :**



నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, మరమ్మతులు తదితర కనీస అవసరాలకొరకు గ్రామ పంచాయతీలలో ఎలాంటి నిధులు లేనప్పటికీ తమ జీతాలతో పాటు, అప్పులు చేసి గ్రామాల్లోకనీస అవసరాలు తీరుస్తు నప్పటికీ ఉన్నతాధికారుల సహకారం లేకపోయిందన్నారు. దీనికి తోడు గ్రామాల్లో విధి నిర్వహణ పట్ల అలసత్వం వహిస్తు న్నారంటూ తమను పలు రకాలుగా వేధిసు న్నారంటూ నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసి సామూహిక సెలవులు మంజూరు చేయాలంటూ వినతిపత్రంలో కోరారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అయా గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు అన్నిశాఖలఅధికారులు పాల్గొనాల్సి ఉన్నప్పటికీ కేవలం తమన్నే లక్ష్యంగా చేసుకొని అసభ్య, అవమానకరంగా, హేళనగా మాట్లాడడం శోచనీయ మన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మెమోలు, చార్జి మెమోలు, సస్పెండ్ చేస్తామంటూ పలు రకాలుగా వేధిస్తున్నారన్నారు. ఇవే కాకప్రతి రోజు వివిధ రకాల సమీక్షాలతో రోజంతా విధులు నిర్వహించే పరిస్థితి నెలకొందన్నారు. సాధారణ బదిల్లో భాగంగా ఇటీవలబదిలీపై వచ్చిన జేత్యాతండా పంచాయతీ కార్యదర్శి భవానికి పల్లెప్రకృతి వనంలో మొక్కలు లేవంటూ మెమో ఇవ్వడం, గ్రామంలో తాగునీటిసమస్య తీర్చ లేదంటూ ఐలాపురం పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణిపై గ్రామస్తులు దాడి చేయడం తదితర అంశాలపై తమరికి ఫిర్యాదు చేసినప్పటికీఎలాంటి స్పందన లేకపోవడంతో తమ విధులను ఎంత దయనీయ పరి స్థితుల్లో నిర్వహిస్తున్నామో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాధవరెడ్డి, పెసర యాదగిరిముదిరాజ్, సోమిరెడ్డి రవీందర్‌రెడ్డి, టంగుటూరి శ్రీనివాస్, నూకల రవీందర్‌రెడ్డి,భవాని, సంధ్యారాణి, వీర, మంద రమేష్, సంతోష్, జగదీష్, శైలజ, సాహెరా, ఝూన్సీ, గాయత్రి, బంటు మహేష్, మురళీ మోహన్, వెంకటరమణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక
# వరలక్ష్మి వ్రతాలు

*మఠంపల్లి ఆగష్టు 16 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని భక్తి శ్రద్దల తో వ్రతాలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం గావించారు.



## వైరల్ విష జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న వైరల్ విష జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఇంఛార్జ్ కమీషనర్ యాకూబ్‌పాషా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణం లోని 17వ వార్డులో వైద్య సిబ్బందితో కలిసి మున్సిపల్ అధికారులు ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో రోజుకు రెండు, మూడు వార్డులలో జ్వరసర్వే జరుగుతుందన్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే బాదితులను టెస్ట్‌లకు పంపిస్తామన్నారు. ప్రతి ఒక ్కరు ఇంటి పరిసరాలను శానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల జ్వర లక్షణాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. మురికి నీటిలో దోమలు, ఈగలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సైదులు, ఆశ వర్కర్స్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలు సరిగా లేక రైతుల ఇక్కట్లు

*మఠంపల్లి ఆగష్టు 16 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ డ్యాం పూర్తి స్థాయిలో నిండి కాలువలకు సాగు, తాగు నీటి కోసం పెద్ద మొత్తంలో నీరు విడుదల చేసినప్పటికీ సాగర్ ఆయకట్టుకు చివరి ప్రాంతం గా ఉన్న మఠంపల్లి మండలంలోని అనేక గ్రామాలకు నీరు ఇంత వరకు చేరుకోలేదు. గత రెండు సంవత్సరాలుగా అరకొర వర్షాలతో చెరువులు పూర్తిగా ఎండి పో యి ఉండటంతో త్వరగా సాగర్ నీటితో నింపి సాగుకు నీరందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. మగ్దూంనగర్ ఎల్ 5 ఫీడర్ చానల్ ద్వారా ఎర్రగట్టు, బక్కమంతులగూడెం, చౌటపల్లి ప్రాంతాలకు సాగు నీరు సరఫరా అవుతుంది. ఎగువన ఉన్న హుజూర్‌నగర్‌కు నీరు సమృద్ధిగా వస్తున్న ఎల్ 5 పీడర్ చానల్ పూ ర్తిగా తూములు పూడిపోయి ఉండటంతో ఈ కాలువల ద్వారా రైతులకు సాగునీరందడం కష్టమేనని రైతులు భావిస్తున్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలోని చెరువులను నింపాలని రైతులు కోరుతున్నారు.

## గ్రామ దేవతలకు జలాభిషేకం

*చింతపల్లి,16ఆగష్టు,ప్రభాతవార్త:*

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వింజమూరు గ్రామస్తులు శుక్రవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు.ఇటీవల వర్షాలు లేకపోవడంతో పంటలకు తీవ్ర నీటి కొరత ఏర్పడి చేతికందే పరిస్థితి లేకుండా పోయింది.భూగర్భ జలాలు అడుగంటడంతో వరి నాట్లు వేసుకున్న రైతులకు తీవ్ర నిరాశ ఎదురైంది.దీంతో బోర్లు ఎండిపోవడం మొదలయ్యాయి.గ్రామాలలో తీవ్ర మనోవేధనకు గురవుతున్న రైతులు వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేస్తూ వరుణ దేవుణ్ణి వేడుకుంటున్నారు. అందులోభాగంగా వింజమూరు గ్రామంలో గ్రామస్తులంతా కలినసి గ్రామ దేవతలకు జలాభిషేకం చూస్తూ, కప్పలకు పెళ్లి చేశారు. అదేవిదంగా కోట మైసమ్మ అమ్మవారికి దున్నపోతును విడిచారు. వర్షాలలు భారీగా కురిసి బంగారు పంటలు పండాలని గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**ఉజ్జిని యాదగిరిరావు**

చింతపల్లి,16ఆగష్టు,ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికలకు సిద్ధమై కమ్యూనిస్టు పార్టీ సత్తా చాటాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఉజ్జిని యాదగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు దోపిడి జరిగిందని విమర్శించారు. నేడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలని కోరారు. షరతులు లేని రుణమాఫీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించాలన్నారు. ప్రజా సమస్యలపై ముందుండి పోరాడేది కమ్యూనిస్టులేనని, భవిష్యత్తులో పార్టీ నిర్వహింబోయే పోరాటాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 9 మంది మండల పార్టీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, పల్లపు లక్ష్మయ్య, మల్లోజు శేఖరా చారి, శంషుద్దీన్, నర సింహ, వీరయ్య, వెంకటయ్య, బుచ్చయ్య, భారతమ్మ, పాప, యాదయ్య, జితేందర్, రామకృష్ణ, సైదులు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**-పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి డ్రైనేను పక్కాగా నిర్వహించాలని ఆదేశాలు**

రాజాపేట ప్రభాతవార్త:

వర్షాకాలం కావడంతో పారిశుధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పనులు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం డ్రైడే పనులను పరిశీలించారు. నర్సరీని చూసి ప్రైమరీ బెడ్‌లకు సంబంధించి ఖాళీగా ఉన్న సంచులలో తిరిగి మొక్కలు పెంచాలని సూచించారు. పల్లె ప్రకృతి వనం మొత్తం తిరిగి చెట్లను పరిశీలించారు. గ్రామంలో చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్‌లో గ్యాపులు ఉన్నచోట తిరిగి పెద్ద మొక్కలు నాటాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్‌లో వర్మి కంపోస్టు తయారీని పరిశీలించారు. తయారైన వర్మి కంపోస్టును తిరిగి నర్సరీలో, ప్లాంటేషన్ మొక్కలకు ఎరువుగా వాడుతున్నట్లు ఎంపీడీవో నాగవేణి వివరించారు. వర్షాకాలం నడుస్తున్నందున పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పనులు చేపట్టాలని, నీటి



గుంతలు లేకుండా, నీరు నిల్వ కాకుండా చూడాలని, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన చెరువు పూడికతీత పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిషన్, పంచాయతీ సెక్రెటరీ పవన్ ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే

ఆలేరు ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక నైపుణ్య శిక్షణ, సంక్షేమ కార్యక్రమాలను చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో వైఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మదర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలేరు, భువనగిరి, జనగామ నియోజకవర్గాల పరిధిలోని కుట్టుమిషన్ శిక్షన పొందిన మహిళలకు సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. మహిళలలో గొప్ప చైతన్య స్ఫూర్తి ఉంటుందని, కుట్టుమిషన్‌లు మహిళలకు ఆర్థిక చేయూతను ఇస్తుందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలోల సరైన ఉపాధి దొరకక దూ ప్రాంతాలకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నటువంటి మహిళలకు కుట్టు మిషన్‌ల వల్ల ఉపాధి



లభిస్తుందని అన్నారు. మహిళలకి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు తెస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆయా కుటుంబాలు బాగుంటాయని తెలిపారు. రాబోయే రోజులలో ఎన్నారైల సహకారంతో మరిన్ని కుట్టుమిషన్లు అందించి వారికి అండగా ఉంటామని మామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభ రాణి, మదర్ ఎడ్యుకేషన్, రూరలన డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొజ్జ సంధ్యా రెడ్డి, ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ ప్రశాంత్ గౌడ్, ఇజాజ్, ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో పవిత్ర

# ఉత్సవాల ముగింపు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్స వాలు ముగిశాయి. ఈనెల 14న ప్రారంభమైన పవిత్రోత్స వాలు మూడు రోజుల పాటు వైభవోపేతంగా జరిగాయి. చివరి రోజైనా శుక్రవారం పవిత్రముల ధారణ, మహాపూ ర్ణాహుతిలో పవిత్రో త్స వాలను శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు ముగించారు. ఆలయ పవిత్రతను ద్విగుణీకృతం తొలగిపోవడానికి ప్రతి ఏటా ఆలయంలో పవిత్రో త్స వాలు





నిర్వహిస్తారు. మేళతాళాలు, సన్నాయి వాయిద్యాలు, పురోహితుల మంత్రోచ్ఛారణల మధ్య వేదపండితుల వేదపారాయణాల నడుమ మహాపూర్ణాహుతి, మాలధారణతో పవిత్రోత్స వాలకు పండితులు పరి సమాప్తి పలికారు. పవిత్రోత్స వాల సందర్భంగా రెండు రోజులు నిలిపి వేసిన నిత్యకళ్యాణం, సుదర్శన హోమాన్ని నేటి నుండి ప్రారంభించనున్నారు.

# సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

చౌటుప్పల్, ఆగష్టు 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలను ఘనంగా నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోత్స వాల మధ్య వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు వాయన ప్రధానం చేశారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్-శ్రీలత దంపతులు, బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, కాంసెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి, పోలోజు శ్రీనివాస్-శ్రీలత, దేవరపల్లి కరుణ, చింతల విజయలక్ష్మీ, ఉజ్జిని మంజుల, మునుకుంట్ల పద్మావతి, ఉప్పల కుసుమ, చింతల కరుణ, సింగిరెడ్డి రజిత, సింగిరికొండ శైలజ, దాచెపల్లి రమా దేవి, బద్దం స్వప్న, కూసుకుంట్ల పావని, సోమవారపు లక్ష్మమ్మ, గోరంటి సంధ్య, రాజపేట శ్రీలత, కీర్తన, జిల్లా జ్యోతి తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నూతనకల్,16ఆగష్టు,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశానుసారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం పెంచామని తుంగతుర్తి సిఐ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, గుట్కాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తు తెలియన వ్యక్తులకు బ్యాంకు ఖాతా ఎటిఎం కార్డు వివరాలు, ఓటిపి వివరాలు తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాలకు ఎవరైనా గురైతే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలపై పోలీస్ కళా బృందంతో విద్యార్థిని విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేందర్‌నాథ్, నాగార్జున హైస్కూల్ కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్, ఎల్లయ్య ,గోపయ్య, కృష్ణచారి, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసిన బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు ప్రభాకర్

నకిరేకల్ 16 ప్రభాతవార్త

తెలంగాణ భవన్‌లో మాజీ ఐటి, మున్సిపల్ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావుని మర్యాద పూర్వ కంగా కలిసి మున్సిపల్ కార్మికుల సమ స్యలపై విన్నవించిన బిఆర్ టియు మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత సిలువేరు ప్రభాకర్.



# పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేయాలి

త్రిపురారం,16ఆగష్టు,ప్రభాతవార్త:

కేంద్రంలో నరేంద్రమోడి నాయకత్వంలో పని చేస్తున్న బిజెపి ప్రభుత్వ పథకాలను కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరచాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పొనుగోటి హరీష్ అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదితరెడ్డి సూచనలతో పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ,మండల అనుబంధ సంఘాలను ప్రకటిసూనత శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మండల కార్యదర్శులుగా మెరుగు మహేష్(త్రిపురారం,కొప్పు సోమయ్య (పెద్ద దేవులపల్లి),ఉపాధ్యక్షులుగా రెమడాల రమేష్ (త్రిపురారం),మేకల రామకృష్ణ(బాబాసాయిపేట),కుంచం వెంకటేశ్వర్లు (మర్రిగూడ) వాంకుడోతు వసంత్(మాటూర్) కార్యదర్శులుగా మామిడి మహేష్(త్రి పురారం)చింతకాయల సూర్య(దుగ్గేపల్లి) , వ ద్మ రా వు ( అ ం జ న వ ల్లి ) అర్పనబోయిన లింగయ్య( కంప సాగర్) అధికార ప్రతి నిధ ులుగా మేకల మ ధు( ) ఎదుల్ల భాస ్కర్(మాటూర్) కోశాది . కారిగా ధూళిపాల సంప త్‌కు మార్(దు గ్గేపల్లి),మండల బిసి మోర్చా అధ్యక్షులుగ3ఆ గంగుల లింగయ ్య,(చెన్నాయిపాలెం),ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా ఎర్రమల్ల క్రాంతికుమార్(కొణతాలపల్లి)లతోపాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తున్నందున పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల ్గొనాలన్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.



# ఘనంగా వరలక్ష్మి వ్రత పూజలు

మిర్యాలగూడ, అగస్టు 16 ప్రభాతవార్త



శ్రావణ మాస తొలి శుక్రవారం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కనకదుర్గ దేవాలయంతో పాటు పలు దేవాలయాలకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గాంధీనగర్



కనకదుర్గ దేవాలయంలోనిర్వహించిన సామూహిక వరలక్ష్మివ్రత పూజలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలోహాజరైన భక్తులకుఅలయ కమిటి అధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదే విధంగా శ్రీసీతారమస్వామి దేవస్థానంలో శ్రీవరలక్ష్మివ్రతంలోమహిళలు అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొ న్నారు. ఈదులగూడెంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, యాదగి రిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్‌లుప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట శ్రీనివాస్‌రెడ్డిలున్నారు.




# నేడు అసుపత్రుల్లో ఓపి సేవలు బంద్ ఐఎంఎ

మిర్యాలగూడ, అగస్టు 16 ప్రభాతివార్త

కలకత్తాలో పీజి వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేట్ అసుపత్రుల్లోఓపి సేవలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఎ మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జీవనజ్యోతి, సరితలు శుక్రవారం తెలిపారు. రోగులకు కలిగే అసౌకర్యాన్ని గుర్తించి అమానవీయ ఘటన బాధ్యులపై చర్యలు కోరుతూ చేపట్టే ర్యాలీలో మానవతా వాదులు పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో

# భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

నేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త




నేరేడుచర్లలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణమాసం రెండవ శు క్రవారం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేదమంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేశారు. మహిళలకు అత్యంత ప్రీతికరమైన శ్రావణమాసంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతాలలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయంలో కోలాహలం నెలకొంది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షించారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

మేళ్లచెరువు ఆగష్టు 16 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాల సభలో ప్రధానోపాధా ్యయులు కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. దాత డాక్టర్ మధిర బ్రహ్మారెడ్డి వారి తల్లిదండ్రులు వెంకటేశ్వరరెడ్డి పుల్లమ్మ జ్ఞాపకార్థం విద్యార్దులందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బహుమతుల దాతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో పొనగండ్ల నారపరెడ్డి, సత్యనారాయణ ప్రసాద్, శ్రీమన్నారాయణ, మోహన్‌లాల్, ఎస్. కె. రషీద్, నర్సింహారావు, శాంతి, సునితాకుమారి, రమాదేవి, శైలజ., ఉపేందర్, బొగ్గవరపు శ్రీనివాసరావుతోపాటు విదా ్యర్థులు, తల్లిదండ్రులు, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యవసాయాధికారి అన్నపూర్ణకు శుభాకాంక్షలు, అభినందనలు

మేళ్లచెరువు ఆగష్టు 16 ప్రభాతవార్త



స్థానిక మండల ఉప వ్యవసాయాధికారి అన్నపూర్ణకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వ్యవసాయ అధికారిగా ప్రశంసాపత్రం, అవార్డ్ అందుకున్న సందర్భంగా శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్, డీసివో ఎస్.పద్మ, తహసిల్దార్ పోలేని పద్మ, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, మండల వ్యవసాయాదికారి శ్రీనివాస గౌడ్‌తోపాలు పలువురు అధికారులు అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులంతా శ్రద్ధగా చదివి అధిక మార్కులు సాధించాలి

మేళ్లచెరువు ఆగష్టు 16 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమ బేగం మాట్లాడుతూ విద్యార్దులంతా శ్రద్ధగా చదివి అధిక మార్కులు సాధించాలని కోరారు. 60మంది విద్యార్థులకు దాత కొప్పాకుల పుల్లయ్య స్టీల్ వాట ర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లుతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్దులు, స్కూల్ కమిటి సభ్యులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వరలక్ష్మి వ్రతాలు

మేళ్లచెరువు ఆగష్టు 16 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల అన్ని దేవాలయాల్లో, అన్ని గ్రామాలలో, భక్తుల ఇండ్లలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు, అమ్మ వారికిసహ స్రనామ కుంకుమార్చనలు, పారా యణ ములు, అభిషేకములు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవి ష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, రం గభట ్టరాచార్యులు, ప్రస ాదాచార్యులు, మోహన కృష్ణమా చా ర్యులు, వె ం కటప్ర సాదాచార్యులు, వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేవూరు జడ్పీహెచ్‌ఎస్‌లో దాత నిర్మించిన భోజనశాల ప్రారంభం

మేళ్లచెరువు ఆగష్టు 16 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దాత విద్యార్థుల సౌకర్యం కోసం నిర్మి ంచిన భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర ్బంగా జరిగిన సభలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమా బేగం మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యం కోసం దాత కొంకపాక సీతారామయ్య జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటేశ్వరశర్మ భోజనశాలను నిర్మించినందుకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇట్టి భోజనశాల విద్యార్దులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నర్సింహారావు, రంగరాజు, శ్రీనివాసరావు, సబిత, రామలింగేశ్వరరావు, రవి, నాగవాసవి, కొప్పాకుల పుల్లయ్యతోపాటు విదా ్యర్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పత్తిలో రసంపీల్చే పురుగు నివారణపై అవగాహన

### వ్యవసాయ కళాశాల బృందం

పెన్‌పహాడ్,16ఆగస్టు,(ప్రభాతవార్త):

పత్తిలో రసంపీల్చే పురుగు నివారణకు సస్య రక్షణ చర్యల్లో భాగంగా జిగురు అట్టలు వినియోగంపై జగన్నాథ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల బృందం శుక్రవారం మండల కేంద్రంలోని పత్తి సాగు చేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సస్య రక్షణ చర్యలు, రసం పీల్చే పురుగులు పసుపు రంగు జిగురు అట్టలు, తెల్ల దోమలు తెలుపురంగు జిగురు అట్టలు, నీలిరంగు జిగురు అట్టలు తామర పురుగుల ఉనికిని గుర్తించడానికి ఉపయోగించవచ్చని సూచించారు. అదేవిధంగా పంట విత్తిన 20రోజులకు ఒకసారి మూడుసార్లు మోనోక్రోటోపాస్ 1:4 నిష్పత్తిలో లేదా ఇమిడో క్లోప్రిడ్ 1:20 నిష్పత్తుల్లో మందులు బొట్టుపెట్టే పద్ధతిలో పూత



వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు బంటు సాగర్ వెంకటేష్, జి. వెంకట్రావ్, నీలకంఠం శ్రీనివాసులు, బంటు నాగయ్య, బంటు శ్రీనివాసులు, మున్నా సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రత నిర్వహించారు. రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేలన రమేష్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య దేవాలయంలో జరిగిన వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వ్యవసాయ



మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, సోమ శ్రీశైలం, యామా వెంకటేశ్వర్లు, బేలిదే అశోక్, పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి శివప్రసాద్, గోపారపు రాజు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సగం మంది రైతులకే రుణమాఫీ చేసింది

### -మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఆగస్టు 16 (ప్రభాతవార్త):

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు చేసే పనులకు పొంతన లేదని రైతాంగానికి కొండంత రుణమాఫీ చేస్తామని గోరంత చేశారని మూడు విడతలుగా చేసిన రుణమాఫీ సగం మంది రైతులకు కాలేదని ప్రభుత్వం చెప్పుతున్న మాటల్లోనే తెలుస్తుందని, 42వేల మందికి మూడు విడతల్లో చేసిన రుణమాఫీ 22వేల మంది రైతులకు 19వేల కోట్లు మాత్రమే చేసిందని అధికారిక లెక్కలు చెప్పుతున్నాయి.



ఇలాంటి అబద్ధపు ఆర్భాటాల మోసాలతో ప్రజలను మభ్యపెట్టి చేసే పాలన ఎంత కాలం మనుగడ సాగించ లేదని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నైజాన్ని గుర్తించారని, ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదనే విషయాన్ని గ్రహించారని త్వరలో తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చే దిశగా పాలన చేయాలని అన్నారు.

## మహిళలకు ప్రీతికరమైనది వరలక్ష్మి వ్రతం

మరిపెడ,ఆగస్టు16,(ప్రభాతవార్త

వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. మహిళలు ప్రొద్దున్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి హిందు ఆచారా సాంప్రదాయాల బద్ధంగా వరలక్ష్మి వ్రతం పూజలు చేశారు. వ్రతం నిర్వహించుకున్నారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

### -సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్,ఆగస్టు16,(ప్రభాతవార్త

బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఈ నెల 18న ఘనంగా నిర్వహించుకోవాలని గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ వర్గాలను కలుపుకొని గొల్కొండ కోటను ఏలిన రాజు సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. వారి జయంతిని ఊరు వాడ, మండల, జిల్లా కేంద్రాల్లో ఘనంగా జరుపుకోవాలన్నారు. నేటి యువత వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరికి వారు పాపన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పోరాడి తమ హక్కులను సాధించుకుందామన్నారు. రాజకీయ రిజర్వేషన్‌లో మన వాటా ఏది అనే దిశగా మనం నడవాలని మన బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని ఆ దిశగా మిలిటెంట్ ఉద్యమాలు, పోరాటాలు చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడికే భద్రసేనగౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి గద్దం సమ్మయ్యగౌడ్, అధికార ప్రతినిధి లింగాల వీరభద్రంగౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు గాడిపెల్లి శేఖర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కురవిలో వరలక్ష్మి వ్రతం పూజలు

కురవి,ఆగస్టు16,(ప్రభాతవార్త

మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం నిర్వహించుకున్నారు. వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆడపడుచులను, చుట్టుపక్కల వారిని పిలిచి పండ్లు అందజేసి వాయినాలు ఇచ్చుకున్నారు. దీంతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది.

# సూర్యాపేట వార్త

## వరలక్ష్మి పూజలో పాల్గొన్న కౌన్సిలర్

నకిరేకల్ 16 ప్రభాతవార్త



శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించిన వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామలను సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నేత జాన్ బాబు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి గళ్ళ జాన్ బాబు శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను సూచించాలని కోరుతూ గతంలో ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసి ఎంపీ చామలకు కూడా వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చామల సానుకూలంగా స్పందించినట్లు జాన్ బాబు చెప్పారు.

## అల్లం ప్రభాకర్‌రెడ్డికి పరామర్శ

### అల్లం ఉమారాణి మృతిపట్ల సంతాపం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త



ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లం ప్రభాకర్‌రెడ్డిని శు క్రవారం హుజూర్‌నగర్‌లో ఆయన నివాస గృహ ంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డిలు పరామ ర్శించా రు. ఇటీవల ఆయన సతీమణి అల్లం ఉమారాణి అనారోగ్యంతో మరణించడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి, సంతాపం తెలిపి ప్రభాకర్‌రెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, నాయకులు ముడావత్ కొండానాయక్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్పీఎఫ్ సిబ్బంది

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో ఎస్పీఎఫ్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తూ ఈ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను భువనగిరిలో జరిగే 78వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె.శేషగిరిరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆసిల్, అసిస్టెంట్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్ ఏం.రాజయ్య ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీనార్మర్ మల్లన్న, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



## జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా బానోత్ లక్ష్మీ నియామకం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:





యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పట్టణంలోని బంజారా హిల్స్ కాలనీకి చెందిన బానోత్ లక్ష్మీ బాయిని నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి మాట్లాడుతూ.. తను గతంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించి నా యొక్క నియామకానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్, ఆవేదల్ అలీ, బెండ శ్రీకాంత్, పట్టణ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు చిన్నబత్తిని స్వరూపారాణి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గమ్మ దర్శనానికి వెళ్లిన రాజాపేట పాడి రైతులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాడి రైతులు శుక్రవారం మెదక్‌లోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయానికి విహారయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ చైర్మన్‌లు గాండ్ల నర్సింగరావు, కాకల ఉపేందర్, చలమలపల్లి లక్ష్మణ్, డైరెక్టర్లు గుర్రం విజయలక్ష్మి, మేక రమేష్, సిగుళ్ళ సిద్ధులు, చర్మలప్లి నాగరాజ్, మేక మల్లేశం, ఎర్ర గోకుల మల్లేశం, అమ్మపురం పద్మ ఐలయ్య కోయ యాదగిరి, రైతులు విహారయాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇంద్రనగరం గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దొంతుల మనీ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలలో బియ్యాన్ని కుటుంబ సభ్యులు దొంతుల యాదగిరికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా గుర్రాల ప్రశాంత్ మాట్లాడుతూ.. గ్రామంలో గుర్రాల ప్రశాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర బాలరాజు, గుర్రాల కనకయ్య, దొంతూల మల్లేష్, మోర ఇస్తారి, రాజు, నరసింహులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేసిన గ్రామీణ వైద్యుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుల సంఘం మండల ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజూష రాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు దాతలు సహకరించి అన్ని విధాలుగా కృషి చేయాలని కోరారు.

## అజయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

యాదాద్రి మండలం కాచారం గ్రామంలో 78 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హై స్కూల్‌లో అజాయ్ ఫౌండేసన్ వారి ఆధ్వర్యంలో పిల్లలకి క్రీడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మెన్ విజయ్, చంటి, శ్రీకాంత్, నరేష్, ఈశ్వర్, చింటూ, స్కూల్ స్టాఫ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కురారం గ్రామంలో శిలాఫలకం ధ్వంసం

### -చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో బొడ్రాయి పూజకు సంబంధించిన శిలాఫలకాన్ని శుక్రవారం ఎర్రగుంట సునీల్ అనే వ్యక్తి ధ్వంసం చేశాడని గ్రామానికి చెందిన బాల్దే చంద్రయ్య, రాగుల బాలయ్యలు లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పాండరీ, నాయకులు గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, మాదర బోయిన శ్రీనివాస్ యాదవ్, కోల్కొండ రాములు, నాగెల్లి రమేష్, కొమ్ము గళ్ళ దయాకర్, అట్ల రంజిత్ రెడ్డి, ఎలిమినేటి నాగరాజు, పురుగుల అశోక్, చిప్పలపల్లి శేఖర్, పరమేష్, ఉమ్మల్ రెడ్డి నర్సిరెడ్డి, సాయికుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి, అనంతుల జంగారెడ్డి, ఎండి బురాన్, బోట్ల నరసింహ, బిఆర్ఎస్ మండల నాయకులు వెంకటాచారి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్, దయాకర్, బోట్ల శ్రీనివాస్, జీవికపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మోటకొండూర్ ప్రభాతవార్త:



తెలంగాణ గవర్నమెంట్ మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహిళలకు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, సంగు శేఖర్ రెడ్డి, బాల్ద రామకృష్ణ, తండా పాండురంగయ్య, బాల్ద సిద్ధులు, కొల్లూరి యాదగిరి, జంగవెల్లి జహంగీర్, బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, లోడే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులకు నిరసనగా భారీ ర్యాలీ

### బంగ్లాదేశ్ హింసాకాండకు వ్యతిరేకంగా వీధుల్లో ప్రదర్శనలు

*నేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త*

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా శుక్రవారం నేరేడుచర్లలో ఐక్య హిందు సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి హింసకాండను వ్యతిరేకిస్తూ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ కాషాయ జెండాలు చేతబూని దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక అన్నిప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిజెపి నియోజకవర్గ ఇంఛార్జ్ చల్లా శ్రీలతారెడ్డి, విశ్వ హిందుపరిషత్ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, నేరేడుచర్ల ఇంఫాక్ట్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, బిజెపి జిల్లా ఉపాధ్ యక్షుడు బాల వెంకటేశ్వర్లు, బిజెపి మండల, పట్టణ అధ్యక్షులు పత్తిపాటి విజయ్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కిసాన్‌సెల్ అధ్ యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి, బిజెపి పట్టణ కార్యదర్శి కొణతం



నాగిరెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నోముల మల్లేశం, మాశెట్టి మోహన్, సపావత్ రాము, నిమ్మగడ్డ సుబ్బారావు, తాటికొండ శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం , రాచకొండ శ్రీనివాసరావు, గజ్జల లక్ష్మణ్, వీరవల్లి కోటేశ్వరావు, ఇంజమూరి రాములు, ఉప్పల పుల్లయ్య, గరిణె సతీష్, పాల్వాయి గోపాలకృష్ణ, శంకర్‌రెడ్డి, జగిని సురేష్, కట్ట వెంకటరెడ్డి, ఉరిమల్ల రామ్మూర్తి, ఇనపాల పిచ్చిరెడ్డి, చెరుకు రాము, భరత్ పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### నేటి నుంచి 19వరకు ప్రతిష్ట మహోత్సవాలు

*నేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో ఈనెల 17 నుండి 19 వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్స వాలు వేద మంత్రాలతో అత్యంత సాంప్రదాయసిద్దంగా నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కీ.శే.కొణతం గోపిరెడ్డి కుమారుడు స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులు ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వగా ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. వేద పండితులు లింగాల గ్రామానికి చెందిన ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్నభట్ల కిశోర్‌శర్మల ఆధ్వర్యంలో శ్రీగణపతి, శ్రీసుబ్రమ హ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహ, మాలికాపురుషోత్తమ సమేత శ్రీఅయ్యప ్పస్వామి కీర్తి, ధ్వజ ప్రతిష్ట మహోత్స వాలు నిర్వహించన ున్నారు. ఉత్స వాల నిర్వహణకు ఆలయ ఆవరణ మొత్తం షామియానాలు వేశారు. మూడు రోజులపాటు పూజా కార్య క్రమాల నిర్వహణకు సాంప్రదాయసిద్దంగా యాగశాలను ఏర్పాటు చేసి హోమగుండాలను



నిర్మించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూల మాలలతో అలంకరించారు. ఆలయం నుండి ప్రధాన కూడలి వద్ద వరకు కాషాయ జెండాలు, మైక్‌లను ఏరా ్పటు చేశారు. ఈనెల 19న విగ్రహ ప్రతిష్ట అనంతరంమహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఉత్స వాలకు హాజరయ్యే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటి ఏర్పాట్లను చేశారు.

# టిఎం జెఎఫ్ ప్రధమ మహాసభను జయప్రదం చేయాలి

### జిల్లా అధ్యక్షులు ఒగ్గు సోమన్న

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త*

ఆగష్టు 21న హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ మాదిగ, ఉపకులాల జర్నలిస్ట్ ఫోరం (టిఎంజెఎఫ్) రాష్ట్ర ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒగ్గు సోమన్న మాదిగ పిలుపునిచ్చారు. శు క్రవారం హుజూర్‌నగర్‌లో మహాసభ కరపత్రాన్ని స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆయ న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం రేయనక, పగలనక కష్టపడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వార్తలు రాస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయని వా టిని అరికట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిజం రంగంలో దళిత బలహీన వర్గాల జర్నలిస్టులపైనే ఎక్కువ దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేస్తున్న ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. హైద్రాబాద్‌లో జరిగే




టిఎంజెఎఫ్ మహాసభకు సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సి ంహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ధనసిరి సీతక్క, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ఇతర రాష్ట్ర మాదిగ జర్నలిస్టులు, నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్య క్రమంలో టిఎంజె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కుల రామయ్య, కార్యదర్శులు మీసాల నాగయ్య, రాంసైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలక సైదులు, పిడమర్తి నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## ఎల్ 27 లిఫ్ట్ నుండి నీళ్లు ఇవ్వకపోతే ఉద్యమం

### - బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సురేష్ బాబు

*నేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని ఎల్ 27 ఎత్తిపోతల పథకం ద్వారా అధికారులు తక్షణమే సాగు నీరు విడుదల చేయకపోతే ఉద్యమం చేపడతామని బిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు శుక్రవారం హెచ్చరించారు. గతంలో రైతు హాలో అంటే ఎల్ 27 లిఫ్ట్‌కి నీళ్లు సరఫరా చేశారని తెలిపారు. నేడు స్థానికనియోజకవర్గ శాసనసభ్యులు నలమాద ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఎత్తిపోతల పథకం పక్కనే సాగర్ కాలువ ద్వారా నీరు వెళుతున్నప్పటికీ సాగునీరు విడుదల చేయకపోవడంతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల ద్వారా చెరువులు నింపడం లేదన్నారు. అధికారులకు పలుమార్లు మొర పెట్టుకున్నా మోటార్లు మరమ్మతులు చేస్తున్నామని, కరెంటు సరిగా సరఫరా కావడం లేదని, సిబ్బందికి జ్వరంవచ్చిందని చెపుతూ కాలం వెళ్లబుచ్చు తున్నారని ఈ విషయమై ఇటీవల దినప త్రికలల్లో వార్తలు ప్రచురితం కాగా రెండు, మూడు రోజులు లిఫ్ట్‌ను నడిపి నీరు అంది ంచి నిలుపుదల చేశారని, తిరిగి వివిధ సాకులతో లిఫ్ట్ ద్వారా నీరు అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. లిఫ్ట్ కింద



పొలాలు, చెరువులు నిండక రైతులుదయనీయ పరిస్థితిలో ఉన్నారని, 48 గంటల్లో లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించకపోతే బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## హుజూర్ నగర్ వార్త

# హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణకు అవార్డ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ డివిజన్‌లో ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న గంట సత్యనారాయణకు ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ఉత్తమ సేవా పతకంజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్‌పి సన్ ప్రీత్‌సింగ్ చేతుల మీదుగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో అందుకున్నారు. సత్యనారాయణ 29 సంవత్స రాల సర్వీస్‌లో 9 క్యాష్ రివార్డులు, 14 గుడ్ సర్వీస్ అవార్డులు పొందారు. అవార్డు సాధించిన సత్యనారాయణను పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, బంధువులు, సే ్నహితులు అభినందించారు.

# సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఛలో హైద్రాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలతోపాటు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న సిపిఐ ఎంఎల్ మా స్ లైన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైద్రాబాద్ పోస్టర్‌ను శు క్రవారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ ్య, ఐఎఫ్‌టియు జిల్లా అద్యక్షుడు సయ్యద్ హుస్సే న్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చందబోయిన లక్ష్మి, సయ్యద్ రేష్మ, నాగేంద్ర, విజయ్, రజాక్, కోటేష్, జానకమ్మ, సైదులు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని

*ర్యాలీనేరేడుచర్ల ఆగష్టు 16 ప్రభాతవార్త*



పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కొల్‌కొత్త నగరంలోని ఆర్‌జి కార్ కళాశాలలో విదుల్లో ఉన ్న జూని యర్ వైద్యురాలిపై సామూ హిక అత్యాచారం చేసి హత మారి ్చన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలో శు క్రవారం ప్రాదమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ నాగిని, శృతి, భారతీయ జనతాపార్టీ నాయకురాలు శ్రీలతారెడ్డి, వీరవల్లి శ్రీలత, సునీత, శిరీష, రాంబాయి, నాగే ంద్ర, విజయ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు డెంగ్యూ కేసుల పట్ల ప్రజల్లో భయాందోళనలు కల్పించవద్దు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

ప్రైవేట్ ఆసుపత్రులు డెంగ్యూ కేసుల పట్ల ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు కల్పించవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధులపై ఐఎంఏ ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో సమావేశం నిర్వహించారు. ప్రజలు జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చినప్పుడు పరీక్షల అనంతరం నిర్ధారణ కాకుండా ఎట్టి పరిస్థితులలో జ్వరాలను డెంగ్యూగా ప్రకటించవద్దని కోరారు. దీనివల్ల ప్రజలు అనవసరమైన భయాందోళనకు గురవుతారని అందువల్ల డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చిన చోట తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లేదా డిసిహెచ్ఎస్‌లతో నిర్ధారణ చేసుకున్న తర్వాతే డెంగ్యూ కేసులుగా ప్రకటించాలని చెప్పారు. అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకు బిల్లుల విషయంలో మానవతా దృక్పథంతో చార్జీలు వసూలు చేయాలని అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం డాక్టర్లు ఎవరు వైద్యం చేస్తున్నది అలాగే తీసుకునే ఫీజు ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అన్ని వివరాలు ఆసుపత్రికి వచ్చిన వారికి తెలిసే విధంగా ప్రదర్శించాలన్నారు. అలాగే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సైతం అందరికి కనపడే విధంగా ఏర్పాటు చేయాలని ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ



మెజర్స్‌ను తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచాలని అనవసరంగా సిజేరియన్ వైపు వెళ్లవద్దని కోరారు. జ్వరం కేసులకు సంబంధించి ప్రతిరోజు నివేదికను పంపించాలని ఆయన ఆదేశించారు. డెంగ్యూ నిర్ధారణ టెస్టు వచ్చిన తర్వాత మాత్రమే డెంగ్యూ కేసులు ప్రకటించాలని పునరుద్ఘాటించారు. ఈ విషయంలో ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యాలు జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పోట్లు శ్రీనివాస్, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, డాక్టర్ పుల్లారావు, గైనకాలజిస్ట్ డాక్టర్ సుచరిత, డాక్టర్ గౌరీశ్రీ, డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ డి.శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

*మోత్కూర్ ప్రభాతవార్త:*



పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి సత్తయ్యకి గత కొన్ని నెలల క్రితం ఆక్సిడెంట్ ప్రమాదానికి గురైనందున, తన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని ఉండగా, అట్టి అర్జీని పరిశీలించి వెంటనే రూ.60వేలు తుంగతుర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ మందుల సామేలు మంజూరు చేశారు. ఈ యొక్క చెక్ మోత్కూర్ సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్యల ఆధ్వర్యంలో సదరు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొంపెల్లి గోరయ్య, వడ్డెర సంఘం నాయకులు బొంత కృష్ణయ్య, శివరాత్రి ఇద్దయ్య, వెంకన్న, పాల సంఘం అధ్యక్షులు ముక్కెర్ల మహేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బద్దం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి, గోదావరి జలాలను అందించాలి

### -సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం

*మోత్కూర్ ప్రభాతవార్త:*



బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి, గోదావరి జలాలను అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలని, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో, రౌండ్ టేబుల్ సమావేశం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అవిశెట్టి ఐల్లుమల్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలభిషేకం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణ కేంద్రంలో విద్యార్థి జన సమితి నాయకులు దప్పు గోపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కోదండరామ్ సేవలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి కోదండరామ్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించినందుకు విద్యార్థి జన సమితి ప్రక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కోదండరామ్‌ను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ షరతులు లేకుండా అమలు చేయాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత షరతులు పెట్టడం రైతులను మోసం చేయడమేనని బీజేపీ పట్టణ అధ్యక్షులు సోమయ్య అన్నారు. శుక్రవారం పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిజాయతీగల రైతులు పంట రుణాలు చెల్లించి డిసెంబర్ తర్వాత తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింపచేయుటకు ప్రభుత్వం పునరాలోచించుకొని వారికి కూడా న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, మోత్కూర్ సోషల్ మీడియా కన్వీనర్ గుంటి సతీష్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన కడియం రామచంద్రయ్య

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన దొండ మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేసుకొని ఆర్థిక ఇబ్బందులతో సీఎంఆర్ఎఫ్ నిధులకు కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డిని అభ్యర్థించగా స్పందించిన కేంద్రమంత్రి రూ.33వేల ఆర్థిక సాయం సహకరించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంచార్జ్ కడియం రామచంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం, వీ.ధర్మయ్య, ముక్కామల శివ, జిలకర మల్లేశం, దేవసరి సురేష్, ఎండి.జమాల్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నారంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం

### భక్తిశ్రద్ధలతో మహిళలు ప్రత్యేక పూజలు

*తుంగతుర్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శుక్రవారం శ్రావణ శోభను సంతరించుకున్నాయి. ప్రత్యేకంగా మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పండితులు లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసం అంటే మహిళల పూజల మాసం అని శ్రావణ మంగళ గౌరీవ్రతం శ్రావణ శు క్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని ఇక శ్రావణమాసంలో పౌర్ణమికి ముందే వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి దేవి వ్రతం జరుపుకుంటారని తెలిపారు. ఈ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షుడుగా అనిల్‌గౌడ్

*జనగామ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



జనగామ బీజేపీ పట్టణ అధ్యక్షుడుగా బొమ్మకంటి అనిల్‌గౌడ్‌ను నియమిస్తు బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉత్తర్వుల ఎజారీచేశారు. జనగామ పట్టణానికి చెందిన బొమ్మకంటి అనిల్‌గౌడ్ గత 25సంవత్సరాలుగా పార్టీకోసం పనిచేస్తూ గతంలో బీజెవైఎం పట్టణ ప్రధానకార్యదర్శిగా, బీజేపీ ప్రనధాన కార్యదర్శిగా, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. నూతనంగా జనగామ పట్టణ పార్టీ అధ్యక్షునిగా నియమించారు. ఈసందర్భంగా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీఎల్ఎన్.రెడ్డి, సరికొండ సాగర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, పవన్‌శర్మ, ఎల్లయ్య, జనగామ పట్టణ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేశారు. తనపై నమ్మకంతో బీజేపీ పట్టణ అధ్యక్షులుగా బాధ్యత ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనుక్షణం పార్టీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అనిల్‌గౌడ్ తెలిపారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు

### - చండిక అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకం

*పాలకుర్తి, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృతాభిషేకములు, శ్రీసూక్త పూజా విధానం విశేష నీరాజనములు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*తరిగొప్పుల, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పింగిలి ఇంద్రారెడ్డి, బృంగి శివకుమార్, అర్జుల పోషిరెడ్డి, అంజిరెడ్డి, దామెర లూకా, దాస్, థామస్, మైఖేల్, ఎర్రవెల్లి పోచయ్య, ప్రభాకర్, తలకొక్కుల రవీందర్, కొమురెల్లి, యూత్‌నాయకుడు అరుణ్‌రెడ్డి, సుధాకర్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

*తరిగొప్పుల, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల దేవాలయాలలో మహిళా భక్తులతో కిటకిటలాడాయి. తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీకృష్ణ గీతామందిరం, చెన్నకేశవ ఆలయాలలో మహిళలు వరలక్ష్మీదేవికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు చెప్పల సతీష్ శర్మ, కృష్ణానంద, భక్తులు రాజేశ్వరి, పద్మ, శ్రావణి, లక్ష్మీ, మానస, జ్యోతి, ధనలక్ష్మీ, సంధ్య, కవిత, రజిత, అంజమ్మ, స్వప్న, నాగబండి బాలరాములు, తిరుమల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వరలక్ష్మీ వ్రతం

*చిల్పూరు, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, కె.మోహన్, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లెల దయాకర్‌రెడ్డి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



మృతురాలు కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జిల్లెల దయాకర్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. మండలంలో గంగాపూర్ గ్రామానికి చెందిన దండెం రాజయ్య భార్య విజయ అనారోగ్య కారణాలతో మరణించింది. ఈసందర్భంగా దయాకర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డితో కలిసి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహులు, ఎడ్ల మధుసూదన్‌రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, ఉమాపతి, జిల్లెల జెలేందర్‌రెడ్డి, ఇండ్ల రాములు, బందారం ధనుంజయ, గోపగోని యాదగిరి, బందారం నర్సమ్మ పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

*జనగామ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని పలు ఆలయాలలో, ఇంటి ఆవరణలో వరలక్ష్మీవ్రత పూజలను మహిళలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ రెండవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల దేవాలయాలలో మహిళా భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా పట్టణంలోని సంతోషిమాత దేవాలయం, చెన్నకేశవ ఆలయంతోపాటు పలు ఆలయాలలో, ఇంటి ఆవరణలో మహిళలు వరలక్ష్మీదేవికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారికి పూలు, పండ్లు సారే సమర్పించారు. అనంతరం సాయం సమయంలో నిండు ముత్తయిదువలకు వాయనం ఇచ్చి అమ్మవారి ప్రసాదం పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు అందచేశారు. పూజా కార్యక్రమంలో జాల సరిత, పండు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ కుటుంబానికి ఆర్థికసాయం

*చిల్పూరు, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన మోతె వెంకటమ్మ కుటుంబాన్ని 2008-09 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వారు పరామర్శించి 1క్వింటా 25కిలోల బియ్యంను అందచేశారు. ఈకార్యక్రమంలో గాలిప్రవీణ్, లోడం సంపత్, నేరళ్ల రవి, వెలిశాల అనిల్, ముత్యాల సురేష్, లింగనబోయిన నరేష్, జక్కుల శ్రీను, పురుమని రవి, జక్కుల శ్రీకాంత్, ఇట్టబోయిన సాంబరాజ్, గుండాబోన హరీష్, పెసరి రఘు, తీగుల్ల రాజేందర్, మారబోయిన మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన తహసీల్దార్లు

*పాలకుర్తి, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో జనగామ జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసీల్దార్ కె.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆస్పత్రికి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చే రోగులను ఆస్పత్రిలో సమస్యలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ధర్నాను విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



ఈనెల 30న సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కా.మంగళంపల్లి జనార్దన్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బీకెఎంయు మండల కార్యదర్శి దండుగుల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతుందని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు పాండు, వెంకట్‌రెడ్డి, సుద్దాల యాదగిరి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో వరలక్ష్మీ పూజలు

*జనగామ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీ నగర్‌లో బొద్దుల రాజమణి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి పూలు, పండ్లు, సారే సమర్పించారు. అనంతరం నిండు ముత్తయిదువులకు వాయనం ఇచ్చి అమ్మవారి ప్రసాదాన్ని అందచేశారు. మహిళ భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*రేగొండ, ఆగష్టు 16, ప్రభాతవార్త*




స్థానిక పోలీస్ స్టేషన్లో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్‌ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్, మండల అధ్యక్షులు చిలువేరు సంపత్‌లు సీఐ మల్లేష్ యాదవ్‌కు, ఎస్సై సందీప్ కుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సామర్ల శ్రీనివాస్, బోట్ల రమేష్, గోరుకొత్తపల్లి మండల కన్వీనర్ బట్టు శ్రీనివాస్, నాయకులు జూపాక బాబురావు, ఆలూరి సురేష్, దైనంపెల్లి వెంకన్న, చిలువేరు స్వామి, కొండమల్ల విష్ణు, మోరే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**మొదటి పేజి తరువాయి :**

వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన తర్వాతనే వారికి చికిత్స అందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని సమావేశ మందిరం నందు సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో, పట్టణాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. ఒక డెంగ్యూ కేస్



నమోదు అయినా ఆ గ్రామం/వార్డులో కానీ ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని డెంగ్యూ కేస్ నమోదు అయితే వెంటనే సంబంధిత మండల ఎంపీడీఓకి, లేదా మున్సిపల్ కమిషనర్‌లకు తెలపాలని, ర్యాపిడ్ టెస్ట్ కిట్‌ని ప్రతి హాస్పిటల్‌లో ఉండాలని కలెక్టర్ డాక్టర్‌లకి సూచించారు. అంతకు ముందు కమిషనర్, కలెక్టర్‌లు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ని సందర్శించారు. హాస్పిటల్‌లోని బ్లడ్ కంపొనెంట్ సపరేట్ మిషన్‌ని, మైక్రో బయలాజీ ల్యాబ్, బయో కేమిస్ట్రి ల్యాబ్‌లను సందర్శించారు. అలాగే జనరల్ వార్డు సందర్శించి పలు కేసు షీట్‌లను పరిశీలించారు. జ్వరంతో వచ్చే చిన్న పిల్లల కొరకు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జడ్పీ సీఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత, హాస్పిటల్ సూపరిటీడెంట్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ గురు రాజ్, సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూయ, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కసరత్తును ప్రారంభించిన అధికారులు

**మొదటి పేజి తరువాయి :**

22 వేల 55 మంది పురుషుల ఓటర్లు నమోదైనట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరి 1న ముగియడంతో ప్రస్తుతం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుంది. జులై 3తో జిల్లా పరిషత్, మండల పరిషత్తుల పదవీకాలం ముగియడంతో సదరు మండల పరిషత్, జిల్ల పరిషత్ అధ్యక్షుల స్థానాల్లో సైతం ప్రత్యేక అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. 2019 జనవరి 21, 25, 30 తేదీల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిఓ 168 ఎంపిటి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు 17 మండలాల పరిధిలోని మండల పరిషత్ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంది... జిల్లాలో 17 జెడ్పిటీసీలు ఎన్నికై జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నుకోవాల్సి ఉంది. ప్రస్తుతం నూతనంగా ఎంపికైన ఏడు గ్రామపంచాయతీలు సైతం ఆలేరు నియోజక వర్గం పరిధిలోనే ఉండడం విశేషం. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిని గూడెం, కోనలపాక గ్రామం నుంచి బైరాం నగర్, తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామం నుంచి గుజనాని కుంట తండా, గంధమల్ల నుంచి ఇందిరానగర్ గ్రామాలు కొత్త గ్రామపంచాయతీలుగా ఎంపిక య్యారు. మోటకొండూర్ మండలం మాటూరు గ్రామం నుంచి పెద్దబావి, అమ్మనబోలు గ్రామం నుంచి హబీబ్ నగర్, బొమ్మలరామారం మండలం, యావాపూర్ తండా నుంచి కాజీపేట గ్రామాలు కొత్త గ్రామపంచాయతీలుగా ఎంపికచేస్తూ ప్రభుత్వం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నూతనంగా ఎన్నికైన గ్రామాల సైతం త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ఇటీవల జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఉపయోగించిన ఓటర్ల జాబితా మేరకు ఏ గ్రామ పంచాయతీకి అయితే ఎన్ని వార్డులు అలాట్మెంట్ జరిగిందో సమభాగాలుగా ఓటర్లను గుర్తించచే పనిలో పంచాయతీ కార్యదర్శులు నిమగ్నమయ్యారు. ఉదాహరణకు ఒక గ్రామంలో 10 వార్డుల గాను 1650 మంది ఓటర్లు ఉంటే ఒక్కొక్క వార్డుకు 160 మంది ఓటర్లను కేటాయిస్తూ మిగిలిన 50 మందిని పదో వార్డులో అదనంగా కలపాలని జిల్లా అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు అందాయి. ఇది ఇలా ఉండగా ఒక కుటుంబానికి సంబంధించిన ఓటర్లందరినీ ఒకే ఇంటి నెంబర్‌తో పాటు ఒకకే వార్డులోకి వచ్చేలా చేర్పులు మార్పులు చేయాలని ఆదేశాలు జారీ కావడంతో పంచాయతీ కార్యదర్శులో ఓటర్ల జాబితాలు తయారు చేసే పనులు నిమగ్నమయ్యారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను పదేళ్లపాటు కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసిన పిదపనే ఎన్నికలకు వెళ్లారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో గతంలో ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తుందా, రొటేషన్ విధానంలోకి వెళుతుందా అనే విధానంపై నేటికీ స్పష్టత రాకపోతుండడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహుల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఏది ఏమైనా ప్రభుత్వం బీసీ కులాల గణాంకాలు ర్వాత ఎన్నికలకు వెళితే బీసీల రిజర్వేషన్ పెరిగే అవకాశం పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఫలితంగా రిజర్వేషన్లు తారు మారు అయ్యే అవకాశాలు లేకపోలేదు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 16 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్,



కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనే యాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాజరు నమోదును పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

కలెక్టరేట్ సిబ్బంది అందరు ముఖ గుర్తింపు ద్వారా హాజరు నమోదు అమలు పర్చాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ముఖ గుర్తింపు హాజరు పరికరం ద్వారా హాజరుని నమోదు చేసుకొని, పరికరం పని చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి జాగ్రత్తగా పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి జాగ్రత్తగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై శిక్షణలో భాగంగా ఈ నెల 14న జిల్లాలోని (15) మండల బృందాలకు శిక్షణ ఇవ్వగా శుక్రవారం తక్కిన మండల బృందాలకు శిక్షణ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదపను కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి శిక్షణ పొందిన బృందాలన్ని ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా దరఖాస్తులను పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల్లో



స్థాయిలో సందర్శించి నియమ నిబంధనలన్ని సక్రమంగా పాటించి దరఖాస్తులను పరిష్కరించాలని దరఖాస్తుల పరిష్కారంలో సందేహం వచ్చినట్లయితే ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి మురళి, డిటిసిపి లక్ష్మినారాయణ, డిఎల్‌పిఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్లు, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు, ఎంపిఓలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## రుణమాఫీ అమల్లో కాంగ్రెస్ విఫలం

### ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*మిర్యాలగూడ, అగస్టు 16 ప్రభాతవార్త*



మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ అమల్లో విఫలమైందని ఔస్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటిరెడ్డి అరోపించారు.శుక్రవారం మిర్యాలగూడ బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. రైతులందరికి రెండు లక్షలు రుణమాఫి చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి కేవలం 50శాతం మంది రైతులకు మాత్రమే వర్తింప చేసినట్లు పేర్కొన్నారు. అరు గ్యారెంటిల పేరుతో 420 హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి చిత్తశుద్ది ఉంటే రైతులందరికి రుణమాఫీ చేసి హరీష్‌రావు సవాల్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 82లక్షల మంది రైతులకు రూ.81వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.17,900 కోట్లు మాత్రమే మాఫీ చేసిన సిఎం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీ సిఎం బిఅర్ఎస్ పార్టీలపై విమర్శలుచేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి అయన స్థాయిని మరిచి కేసిఅర్ లాంటి గొప్ప వ్యక్తిని విమర్శించడం తగద న్నారు. ఇప్పటికైనా మాయ మాటలుచెప్పడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎండి షోయబ్, ఫయాజ్,వినోద్‌నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.